

2లో

# ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు ..



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 3, మే 2026 | 16 పేజీలు



ప్రజల ఆశీర్వాదంతో మంత్రినయ్యాను

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

# ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వ ధ్యేయం...

ధర్మపురి,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు తనను ఆశీర్వదించడంతో మంత్రిని అయ్యానని, నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శనివారం నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, హామీలు ఇవ్వని కొన్ని సంక్షేమ పథకాలను సైతం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు.

# సిరిసిల్లలో అలుముకున్న విషాదం..



## ఆరుగురి మృతదేహాలకు కన్నీటి వీడ్కోలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతదేహాలు శనివారం తమ స్వస్థలమైన సిరిసిల్లకు చేరుకోవడంతో పట్టణమంతా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. విగతజీవులుగా మారిన తమ వారిని కడసారి చూసుకునేందుకు సర్దార్ నగర్, వెంకంపేట్ వారి నివాసానికి బంధువులు, మిత్రులు మరియు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఒకే ఇంట ఆరు మృతదేహాలను చూసి అక్కడికి వచ్చిన వారంతా కన్నీరుమున్నీరుగా విలపించారు.

2లో

# మర్రిపల్లి ప్రాజెక్ట్ పనులకు వేగం

రైతులకు త్వరలో సాగునీరు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

క్షేత్రస్థాయి పరిశీలన, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



**వేములవాడ రూరల్ ప్రభాత వార్త :** వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న మర్రిపల్లి సాగునీటి ప్రాజెక్ట్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ప్రస్తుత పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనుల్లో నాణ్యతను కాపాడుతూ వేగాన్ని పెంచాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుని రైతులకు త్వరితగతిన సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు.

2లో

# మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులకు వేగం

### రైతులకు త్వరలో సాగునీరు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### జిల్లా కలెక్టర్ గరిమా  అగర్వాల్

### క్షేత్రస్థాయి పరిశీలన, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త :** వేములవాడ రూరల్ మండలంలోని మల్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న మల్రిపల్లి సాగునీటి ప్రాజెక్ట్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ప్రస్తుత పనుల పురోగతిని సమీక్షిస్తూ, పనుల్లో నాణ్యతను కాపాడుతూ వేగాన్ని పెంచాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుని రైతులకు త్వరితగతిన సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా నిరంతర పరిశీలన కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రారంభించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి చేరుతున్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా అనుసంధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. అప్పట్లో రూ.1737 కోట్ల వ్యయంతో ఆ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. మల్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తి కాగానే కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దీని ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కోనాయాపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటాంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని విప్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. నంది మేడారం పంపుల ద్వారా నీటి సరఫరాను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు, పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మల్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన పనులు వేగంగా పూర్తి చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలు సహకరించాలని విప్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆర్డీఓ రాధాభాయ్, రూరల్ మండల అధ్యక్షుడు వకులాబరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి పర్శరాములు , రూరల్ తహసీల్దార్ అబుబాకర్, సీనియర్ నాయకులు , సంగ స్వామి యాదవ్ , సోయినేని కర్నాకర్ , రోమాల ప్రవీణ్ , నీటిపారుదల మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో అలుముకున్న విషాదం....

### ఆరుగురి మృతదేహాలకు కన్నీటి వీడ్కోలు



**సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతదేహాలు శనివారం తమ స్వస్థలమైన సిరిసిల్లకు చేరుకోవడంతో పట్టణమంతా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. విగతజీవులుగా మారిన తమ వారిని కడసారి చూసుకునేందుకు సర్దార్ నగర్, వెంకంపేట్ వారి నివాసానికి బంధువులు, మిత్రులు మరియు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఒకే ఇంట ఆరు మృతదేహాలను చూసి అక్కడికి వచ్చిన వారంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. నిన్నటి వరకు సంతోషంగా గడిపిన కుటుంబం ఇలా విధి ఆడిన వింత నాటకంలో బలికావడాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ప్రమాదంలో సిరిసిల్ల పట్టణం సర్దార్‌నగర్‌కు చెందిన బొల్లి శివకుమార్ (37), ఆయన భార్య లాస్య (30), ఎనిమిదేళ్ల కుమార్తె రిషిక అక్కడికక్కడే మృతి చెందారు. శివకుమార్ స్థానిక బీడీ టేకేదార్ బొల్లి రాజు, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు. ఆయన హైదరాబాద్‌లో సొంత బ్రాండ్ మార్కెటింగ్ రంగంలో రాణిస్తుండగా, ఆయన భార్య లాస్య పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యాలయంలో హెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నత హోదాలో పనిచేస్తున్నారు. విద్యావంతులైన ఈ దంపతులు ప్రమాదానికి గురవ్వడం ఆ కుటుంబంలో తీరని శూన్యాన్ని మిగిల్చింది. వీరితో పాటు స్థానిక వెంకంపేట్ కు చెందిన శివకుమార్ బావ, వేములవాడలోని ఓ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్‌గా పనిచేస్తున్న కొడం శ్రీనివాస్ (40), ఆయన ఇద్దరు కుమారులు మాధవ్ (11), కృష్ణచంద్ర (9) కూడా ఈ దుర్ఘటనలో ప్రాణాలు విడిచారు. తండ్రితో పాటు ఆడుకోవాల్సిన వయసులో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడటం చూపరులను కలిచివేసింది. ఒకే కుటుంబానికి చెందిన వరుసలు కలిసిన ఆరుగురు సభ్యులు మరణించడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాల వద్ద బంధువుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా శోకసంద్రంగా మారింది. ఈ ఘోర ప్రమాదం నుండి శివకుమార్ సోదరి, కొడం శ్రీనివాస్ భార్య శ్వేత (35) మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మృతుల అంత్యక్రియల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు బాధితుల నివాసానికి చేరుకుని మృతులకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకేసారి ఆరు పాడెలు ఇండ్ల నుంచి కదులుతుంటే చూసిన ప్రతి ఒక్కరి హృదయం ద్రవించిపోయింది. మానేరు వాగులో ఒకదగ్గరే పక్కపక్కనే అంత్యక్రియలు నిర్వహించారు.



# రైతుల భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యం

### ఏనుమాముల మార్కెట్ లో సీసీ కెమెరాలు ప్రారంభం

### పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటి మే2 ప్రభాతవార్త** ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో 120 సీసీ కెమెరాల ను రాష్ట్ర అటవీ, పర్యా వరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మార్కెట్‌లో జరిగే లావాదేవీలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల భద్రత, పారదర్శకత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతును రాజుగా నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వ ధ్యేయం...

### ప్రజల ఆశీర్వాదంతో మంత్రినయ్యాను

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు తనను ఆశీర్వదించడంతో మంత్రిని అయ్యానని, నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శనివారం నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ  ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, హామీలు ఇవ్వని కొన్ని సంక్షేమ పథకాలను సైతం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. ధర్మపురి క్షేత్రంలో వచ్చే ఏడాది నిర్వహించనున్న పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.450 కోట్ల నిధుల కోసం అంచనాలను తయారుచేసి, ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు. తొలి విడతలో 115 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని, త్వరలో మరిన్ని నిధులు విడుదల అవుతాయని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ధర్మపురి  నియోజకవర్గంలోని 474 మంది రైతులకు రైతు బీమా పథకం ద్వారా 18.07 కోట్లు మంజూరు చేశామని రైతు భరోసా పథకం ద్వారా రూ.188.44 కోట్లు అందించడం జరిగిందని వివరించారు. గత బారాస హయంలో  పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో విఫలమయ్యారని, తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇండ్లు లేని నిరుపేదలకు  ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రంలో టెంపుల్ సిటీ నిర్మాణంలో భాగంగా మాస్టర్ ప్లాన్ కు సంబంధించి పనులు త్వరలో ప్రారంభమవుతాయని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చుకోవాలని సూచించారు. కార్యక్రమం చివరలో ఇటీవల పదవ తరగతి పరీక్షలు విడుదల కాగా అత్యధిక మార్పులు సాధించిన ధర్మపురి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను మంత్రి లక్ష్మణ్‌కుమార్ సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మెట్పల్లి  ఆర్‌డిఓ నరసింహారావు, డిపిఓ భాస్కర్, డీఈవో కె .రాము, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు ..

### వెంటనే మిల్లులకు తరలింపు తప్పనిసరి: కలెక్టర్ సత్యప్రసాద్

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు గంగారం తండా, చెప్యాల గ్రామాల్లోని ఐకెపి, పాక్స్ కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా మిల్లులకు తరలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, సమయానికి పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. తూకం, నిల్వ, రవాణా వంటి ప్రతి దశలోనూ నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని ఆదేశించారు. రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీసీఎస్ఓ జితేందర్, డీఎం జితేందర్, తహసిల్దార్ నరేష్, ఏపిఎం మల్లేశం, సీసీలు వీరకుమార్ మరియా, కొనుగోలు కేంద్ర కమిటీ సభ్యులు, రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

### -ఎస్.ఈ ఆపరేషన్ వి.గంగాధర్
### -పెద్దపల్లిలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యుత్ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్.ఈ ఆపరేషన్ వి.గంగాధర్ సూచించారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో పెద్దపల్లి, ధర్మారం సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బందికి విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.గంగాధర్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సమయంలో చిన్న నిరక్ష్యం వహించినా అది పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషా పాల్గొని విద్యుత్ ప్రమాదం జరిగినప్పుడు బాధితుడికి సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) ఎలా చేయాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. అత్యవసర సమయంలో వేగంగా స్పందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని ఆమె వివరించారు. ఈ సదస్సులో డిఎంహెచ్వో ప్రమోద్ కుమార్, డిఈ టెక్నికల్ బాలయ్య, డిఈ ఆపరేషన్ రాజ బ్రహ్మచారి, ఏడీఈ ఆపరేషన్ ఆంజనేయరావు, ఏఓ శ్రీనివాస్, రెండు సబ్ డివిజన్ల ఏ.ఈలు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

ఓదెల, ప్రభాతవార్త:



కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి కిల్లా అలాగే వ్యవసాయ శాఖ ఓదెల మండలం సంయుక్తంగా శనివారం కొలనురు రైతువేదికలో సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు అలాగే రైతులకి స్థూల పోషకాలు అయిన నత్రజని, భాస్వరం తో పాటు పొటాష్ వినియోగంపై అవగాహన కల్పించారు ముఖ్యంగా వరిలో ఏ దశలో నత్రజని, భాస్వరం మరియు పొటాష్ లను వాడాలో, వాటి ప్రాముఖ్యత నీ వివరించారు. పచ్చిరొట్ట ఎరువుల అయినా జనము అలాగే జీలుగా లను రైతులు తప్పనిసరిగా వేస్తూ పొలంలో కలియ దున్నాలి అని అదేవిధంగా సేంద్రియ ఎరువుల వాడకం ను పంట క్షేత్రంలో పెంచుకోవాలని సూచించారు. అలాగే భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యతను అదేవిధంగా సేకరణ విధానంను రైతులకి ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది కృషి విజ్ఞాన కేంద్రంలో పెద్దపెల్లి జిల్లా రైతు సోదరులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహిస్తూ దానికి సంబంధించిన భూసార పరీక్ష కార్డులను పంపిణీ చేస్తున్నామని శాస్త్రవేత్తలు తెలిపారు అదేవిధంగా దీంతోపాటు ఆయిల్ పామ్ లో యాజమాన్య పద్ధతులను అలాగే వరి కోయలను దుక్కులోనే దున్నడం వలన పంటలకు పోషక పదార్థాలు అందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి ,శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్, ఏవో బి.భాస్కర్ ,ఏఈఓ రాకేష్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు 82 మంది హాజరు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ కింద114 మంది దరఖాస్తులు చేసుకోగా ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆదేశములను అనుసరించి శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 82 మంది హాజరైనారు ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ రెడ్డి, సంబంధిత బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తు దారులు యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అలాగే వారి యొక్క స్థితిగతులను తెలుసుకున్నారు దరఖాస్తు చేసుకున్న వారి జాబితా ను అర్జిదారులు ఎంచుకున్న బ్యాంక్ లను బట్టి వారి జాబితా ను సంబంధిత బ్యాంకులకు పంపడం జరుగుతుందని ఎంపిడిఓ అనిల్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమములో ఎస్బిఐ, యూబిఐ, టిజిబి బ్యాంక్ మేనేజర్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రోడ్డు దాటుతున్న వ్యక్తికి లారీ ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. ఈ సంఘటనలో హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన కేతిరి విక్రమ్ రెడ్డి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని గొర్ల కాపరి ఆత్మహత్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన జయ చిన్న మలేష్(48)అనే గొర్ల కాపరి ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..ఎస్ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం..గొర్ల కాపరి అయిన మల్లేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ..ఇబ్బందులు పడుతున్నాడు.దీంతో మనస్థాపం చెంది గ్రామంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలి పారు. మృతుడి కుమారుడు మహేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వ్యవసాయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మే 4 నుండి 9 వరకు వ్యవసాయ వారోత్సవాలను విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 నుండి 9 వరకు నిర్వహించే వ్యవసాయ వారోత్సవాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మే 4న జిల్లాలోని ప్రతి రైతు వేదికలో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సహజ వ్యవసాయం, నానో యూరియా వినియోగం, మట్టి పరీక్షలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అధిక ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆదేశించారు. మే 5న ఉద్యానవన పంటల ప్రోత్సాహం మరియు ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రస్తుతం ఉన్న 3 లక్షల ఎకరాల సాగును 12 లక్షల ఎకరాలకు పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. పీఎం కుసుమ్ పథకం అమలుపై రైతులకు అవగాహన కల్పించాలని, టీజీ రెడ్కో ద్వారా ఈ పథకం అమలు జరుగుతుందని తెలిపారు. టీజీ ఆర్గానిక్ యాప్ వినియోగంపై రైతులకు మార్గదర్శనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, రైతు సంక్షేమ పథకాలను వివరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో..10 గొర్రెలు మృతి

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన మారం రాయలింగు గొర్రెల కాపరి కి చెందిన గొర్రెలను ఊరి వీధి కుక్కలు దాడి లో 10 మృతి చెందగా, మరో 10 గొర్రెలకి తీవ్ర గాయాలయ్యాయి. కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడంతో రైతు సుమారుగా రు. ఒక లక్ష 50 వేల రూపాయల ఆర్థికంగా నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి, మార్కెట్ వైస్ చెర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్య యాదవ్, పశువైద్యులు డా సుష్మిత, డా అరవింద్ రెడ్డి, మమత ఘటన స్థలంకి చెరుకొని చికిత్స చేపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తిరుపతి, గొర్ల కాపర్ల సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం అక్క పెల్లి గ్రామానికి చెందిన ఎల్పుల చెంద్రయ్య బైక్ మీద వస్తున్న సమయం లో స్కూల్ వద్ద శుక్రవారం రాత్రి 11.30 గంటలకి గుర్తు తెలియని వాహనం డికోనీ మృతి చెందడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్‌పల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణం రేగుంట గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఏప్రిల్ 30 ఉదయం సుమారు 10 గంటల సమయంలో 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడివుండగా స్థానికులు గుర్తించారు. వెంటనే అతన్ని చికిత్స కోసం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రాథమికంగా వడదెబ్బ తగలడం వల్లే మరణం సంభవించినట్లు అనుమానిస్తున్నారు.మృతుడి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయంలో జవాన్‌గా పనిచేస్తున్న ఎండీ నిజాముద్దీన్ (52), మెట్‌పల్లి నివాసి శనివారం దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు.

## ఆటో స్టోర్‌లో అగ్నిప్రమాదం

### -పూర్తిగా దగ్ధమైన స్పేర్ పార్ట్స్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఓ ఆటో స్పేర్ పార్ట్స్ షాప్ లో శనివారం మధ్యాన్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరుగగా.. షాపు లో ఆయిల్,టైర్లు, ప్లాస్టిక్ వస్తువుల వల్ల మంటలు తీవ్రంగా మారి ఆటో స్టోర్ పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో..సకాలంలో ఫైర్ సిబ్బంది రావడంతో చుట్టూ పక్కన దుకాణాలకు మంటలు వ్యాపించకుండా మంటలు అదుపులోకి తీసుక వచ్చారు.అగ్ని ప్రమాధానికి గురైన షాప్ లోని సామాగ్రి ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది.అగ్ని ప్రమాద ఘటనా స్థలానికి మెటుపల్లి సీఐ సురేష్ బాబు, ఎస్ఐ కిరణ్ కుమార్ లు వెళ్లి,ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

## వాహన చోరీ కేసులో దొంగ అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త:



వాహన చోరీ కేసులో వేములవాడ పోలీసులు దొంగను అరెస్ట్ చేశారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడి ముంజ గ్రామంలో ఇటీవల జరిగిన వాహన చోరీ కేసులో నిందితుడు గోదావరి ఖనికి చెందిన దామ పవన్ అలియాస్ పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వేములవాడ ప్రాంతంలో జరుగుతున్న వాహన చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి, గస్తీ, తనిఖీలు నిర్వహించగా, ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, విచారించగా, అతను వాహనాల చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి, అనంతరం నిందితుడ్ని కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం అతన్ని రిమాండ్‌కు తరలించిందని పేర్కొన్నారు. ఈ కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన ఎస్ః రామ్మోహన్, పిసిలు తిరుపతి, ఇమ్రాన్‌లను సిఐ వీరప్రసాద్ అభినందించారు.

# ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రజా పాలనలో భాగంగా ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్. లత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని సీఎంఆర్ గార్డెన్స్ లో కోరుట్ల నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్యక్రమాల్లో గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, పనుల పురోగతిని నిరంతరం సమీక్షి ంచాల న్నారు. ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి సమయంలో ప్రజల నుండి వినతులు వస్తే అర్హులైన వారిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ



సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేందుకు మండల స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి గడువులు నిర్ణయించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ సంబంధిత సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అంశాలపై వేగవంతమైన పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారులను నేరుగా సంప్రదించాలని ఆమె సూచించారు. అనంతరం బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వసంత తిరుమల, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, మండల స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ముున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు నవీన్ మృతి పట్ల నివాళి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వావిలాల నవీన్ మృతికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రభుత్వపరంగా ఇచ్చే మట్టి ఖర్చులు తో పాటు ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. గత సంవత్సరంలో కూడా కాంట్రాక్ట్ కార్మికులు కృష్ణవేణి కొనసాగుతున్నదని గత తొమ్మిది నెల క్రితం డెలివరీ అయినందున ఆరోగ్యం బాగాలేక పనిచేయలేక బదిలీ మనిషిని పెట్టడం జరిగిందని, ఆమెకు యధావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు తగిలి చనిపోవడంతో మృతి చెందిన వావిలాల నవీన్ కు ప్రమాద బీమా ఆర్థిక సాయం ప్రభుత్వపరంగా వెంటనే అందించి ఆదుకోవాలని కోరారు. కార్మికుల పట్ల అధికారులు నిరక్ష ్యం వహిస్తూ ఉండడం పట్ల ఇట్లాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. డ్యూటీకి వచ్చి హాజరి వెయ్యమని అడిగితే వెళ్ళగొట్టడం సరికాదని పరిస్థితుల్లో కార్మికుడు మనోవేదనకు గురి అవుతాడని ఆవేదన వ్యక్తం చేశారు. పనిలేని స్థితిలో అయోమయంలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే వహించాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు గంగారాం, రాజం, రమేష్, రవి, నవీన్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు శ్రీ వాగ్దేవి విద్యార్థుల ఎంపిక

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ విద్యార్థులు అంజన ,తనయ, అక్షర, అమూల్య, నదీష్, శ్రీవత్సవ్ లు జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికయ్యారని శ్రీ వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మే 5 నుండి 8 వరకు హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేష్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాలలో ఉత్తమ ఫలితాలతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపించాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు బంగారు పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

రామడుగు,ప్రభాత వార్త :



మండల పరిధిలోని వెదిర గ్రామానికి చెందిన వంగ పెల్లి నిఖిల్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం జరిగింది. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన వీరు ఆర్థిక స్తోమత లేక హాస్పటల్లో చికిత్స కొరకు అర్థిక సహాయం కొరకు ఎదురుచూడాగా, టీ ఎల్ యువ సేన సామాజికవేత్త, ప్రజాసేవకుడైన తూడి లచ్చన్నకు విషయం తెలపగా మానవతా హృదయంతో స్పందించి న లచ్చన్న వెంటనే చికిత్స కొరకు పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో టిఎల్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అందాలను విరబోస్తున్న సుబాబుల్ !

### వందేళ్లు నీడనిచ్చి ఎండిపోతున్నమర్రిచెట్టు!!

మల్యాల ప్రభాతవార్త



మల్యాల మార్కండేయ గుడి నుండి ముత్యంపేట వెళ్లే దారిలో ఉన్న సుబాబుల్ చెట్టు తన అందాలను విరబోస్తోంది, మండిపోతున్న ఎండల్లో మల్యాల మణిహారంలా పలువురుని ఆకర్షిస్తున్న ఈ సుబాబుల్ చెట్టు తన పూల అందాలతో పలువురుని ఆకర్షిస్తుండగా, మరోవైపు మండవ ప్రాంతంలో ఉన్న 100 ఏళ్ల పైబడి చరిత్ర కలిగిన మర్రిచెట్టు ఊడలతో సహా ఈ వేసవి మండుటెండలకు ఎండిపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది,

## నిరంతర పోరాఫలితం సంతృప్తినిస్తోంది !!!

### ఆన్ లైన్ లో విషపూరిత మందుల అమ్మకాల నిషేధం

### వన్ హాస్పిటల్ చైర్మన్ డా,మర్రి మహేష్ రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త



విషపూరిత మైన పురుగుల మందుల వల్ల ప్రజలు రైతులు ఆరోగ్యానికి ఎంతో హాని కలగడమే కాకుండా, నేల భూసారంపై తీవ్ర ప్రభావం చూపుతుందని విషపూరితమైన మందుల అమ్మకాలను నిషేధించాలని కోరుతూ ప్రైవేటు వైద్యుడు కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత మల్యాల మండలానికి చెందిన డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి చేపట్టిన ఉద్యమం కు భారీ ఎత్తున స్పందన లభించడంతోపాటు ఆయన చేసిన పోరాటం ఫలితంగా ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్యారా క్విట్ మందును ఆరు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా బ్యాన్ దిశగా తీసుకెళ్ళింది, ఈ అరుదైన ఉద్యమ ఫలితం సాధించిన వైద్యులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత హానికరమైన పార్క్ క్వాట్ తో పాటు నిషేధిత పురుగుల మందులను ఆన్లైన్ , ఈ కామర్స్ , అమెజాన్ ద్వారా విక్రయాలు జరప రాదని రాష్ట్ర రైతు కమిషన్ ఆదేశించడం ప్రజలు రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు, విష ప్రభావ మందుల వలయంలో ఇప్పటికి ఎందరో రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని, ఈ మందుల పై తాను రైతుల పక్షాన చేసిన ఉద్యమం కుప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానించడం, తోపాటు వేగంగా స్పందన లభించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, తాను చేసిన పోరాట ఫలితానికి ప్రభుత్వం కూడా స్పందించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు,

## మల్యాల ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా బొమ్మెన పరమేష్ నియామకం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా అధ్యక్షుడిగా మద్దుట్ల గ్రామానికి చెందిన బొమ్మెన పరమేష్ ను నియమించారు, ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, సంస్థాగత బలోపేతానికిబాధ్యతాయుతంగా కృషి చేస్తానన్నారు, కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, బోట్ల ప్రసాద్, మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి , ఓ బి సి జిల్లా నాయకులు రాచర్ల రాములు పాల్గొన్నారు,



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి చెందిన రూ.85 లక్షల 860 విలువగల 85 కళ్యాణ లక్షి ్మ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 33 ప్రశ్నలతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియకు ప్రజలు సహకరించాలి

భీమారం, ప్రభాతవార్త :

జాతీయ జనాభా గణనలో భాగంగా మే 11 నుండి ప్రారంభమయ్యే మొదటి విడత ఇండ్లు, కుటుంబాల సర్వే కోసం భీమారం మండలంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమ య్యాయి. మండల జనాభా గణన చార్జ్ ఆఫీసర్ రవికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ శిక్షణలో ఆయన మాట్లాడుతూ జనాభా గణన ఎంతో ప్రతిష్టాత్మక కార్యక్రమమని, మండల ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. మే 11 నుండి ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు 33 ప్రశ్నలతో కూడిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో సరైన వివరాలు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అడిషనల్ చార్జ్ ఆఫీసర్ పద్మ, చార్జ్ క్లర్క్ వరలక్షి ్మ, టెక్నికల్ అసిస్టెంట్ పుప్పాల రాంరెడ్డి, ట్రైనర్లు అభయాజ్, వినోద్ కుమార్, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనపై ఏర్పాటుకు సిద్దంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 2, ప్రభాతవార్త :** తుమ్మిడి హేట్టి వద్ద ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతాన్ని రాష్ట ముఖ్యమంత్రి, మంత్రులు, నీటి పారుదల శాఖ ఉన్నత అధికారుల పర్యటన నేపథ్యంలో పూర్తీ స్థాయి ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని కలెక్టర్ హరిత అధికారులకు సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్ల పై అధికారు తో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ , డెవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డిఓ లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రణహిత నదిపై బరాజ్ నిర్మాణ ప్రాంతానికి పర్యటించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లకు సిద్దంగా వుండాలని



కలెక్టర్ అన్నారు. హెలిపాడ్, బాంకేడ్లు, విఐపి,వివిఐపి గ్యాలరి, అధికారుల, మీడియా పాసులు, పారిశుధ్య పనులు, త్రాగునీరు, అల్పాహారం, బోజనాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వేదిక అలంకరణ, మెడికల్ సిబ్బంది క్యాంపులతో సిద్దంగా వుండాలని, విద్యుత్తు సరఫరా ప్రత్యామ్నాయంగా జనరేటర్ అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు పర్యటనలో ఎలాంటి లోపాలు జరుగకుండా ఏర్పాట్లను సిద్దం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

### -కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, మే 02, ప్రభాతవార్త:**



నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కలుపు మందులు, నకిలీ, నిషేధిత విత్తనాల నియంత్రణపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సాగు చేసే పంటల దిగుబడికి అవసరమైన మెలకువలను అందించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన, నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిషేధిత కలుపు మందుల వినియోగం, తత్ఫలితంగా కలిగే నష్టాలపై వివరించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు నియంత్రణపై టాస్క్ ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, విత్తన, క్రిమిసంహారక విక్రయ డీలర్లు, దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, పంట సాగులో శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, వినియోగం నియంత్రణపై సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. గత సంవత్సరం నకిలీ విత్తనాల లభ్యత ఆధారంగా నకిలీ విత్తనాలను నిల్వచేసే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించే దుకాణాలను తనిఖీ చేయాలని, నిబంధనలను పుల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు అందించటమే "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 02, ప్రభాతవార్త:** శనివారం, ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు.

### ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

### -ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మోనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# జక్కుల రాజేశం పటేల్‌కు శ్రమశక్తి అవార్డు దక్కడం హర్షనీయం

### జాతీయ బీసీ సంఘం ప్రతినిధి ఆకుల స్వామి వివేక్ పటేల్

### గుర్రంపల్లెలో కార్మిక నాయకుడికి ఆత్మీయ సన్మానం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జక్కుల రాజేశం పటేల్ కు శ్రమశక్తి అవార్డు దక్కడం హర్షనీయం అని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ (నేషనల్ కోఆర్డినేటర్) ఆకుల స్వామి వివేక్ పటేల్ పేర్కొన్నారు. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు 2026 గ్రహీత రాజేశం పటేల్ ను ఆయన శాలువాతో సత్కరించారు. గుర్రంపల్లె గ్రామానికి చెందిన రాజేశం పటేల్ సింగరేణి కార్మికుడిగా ఉంటూనే కార్మిక సంఘ నాయకుడిగా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 2018లో విధుల్లో నుండి తప్పుకున్నా, నేటికీ కార్మికులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కార్మిక క్షేత్రంలో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అత్యున్నత అవార్డును అందజేసిందని తెలిపారు. ఇటువంటి నాయకులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ నేత, రాష్ట్ర కోకన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేతతో పాటు అమర్శెట్టి సంజీవ్ పటేల్, రవికిరణ్ నేత పాల్గొన్నారు. రాజేశం పటేల్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.

# బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న డాక్టర్ బిష్మచారి

**ఓదెల,ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలో సామాజిక సేవా విభాగంలో అవయవ శరీర దానాలతో పాటు పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తున్నందుకు గాను" బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ 2026"అవార్డుకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారిని ఎంపిక చేసి శనివారం కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ద్వారా మారుమూల మండలమైన ఓదెలలో 250 పైన నేత్ర అవయవ శరీర దానాలను చేయించడం, ఉచిత వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు చేయడం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు,విస్తర్లు వాడకుండా అవగాహన కల్పించడం , చెట్లు నాటడం,ఎర్త్ అవర్ ప్రోగ్రాం క్రింద విద్యుత్ ఆదా చేయడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గుర్తించి శనివారం సత్కరించడం జరిగిందని,.. విద్యార్థులకు సమాజానికి స్ఫూర్తిగా ఉన్న వ్యక్తికి ఈ అవార్డు ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంబిఏ. హెచ్ ఓ డి డాక్టర్ కె వెంకటేశ్వర్లు, ఈ ఈ ఈ హెచ్ ఓ డి సదానందం స్టాఫ్ పాల్గొన్నారు డాక్టర్ మేరుగు భీష్మాచారికి "బెస్ట్ సర్వీస్ ఆఫ్ ది ఇయర్ 2026 " అవార్డుతో సత్కరించడం అతడి కృషికి నిదర్శనమని ఓదెల గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు రమేష్,ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి, పాలకుర్తి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఓదెల మండల ప్రతినిధులు డాక్టర్ వేణు, మేరుగు సారంగం, క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,అల్లం సతీష్, క్యాతం వెంకటేశ్వర్లు,బాలసాని సంతోష్ క్యాతం సంతోష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

# రైతులను ఇబ్బంధులకు గురిచేస్తున్న ప్రభుత్వం

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని,వరి పంట కోతలు కోసి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలుగా పోసినా ఇప్పటికి కొనుగోళ్లు సరిగా జరగడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని జగ్గసాగర్,ఆత్మకూర్ గ్రామాల్లో ఐకేపీ,పాక్స్ ఆధ్వర్యంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శనివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కోతలు పూర్తి చేసి తెచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండగా,ఎక్కడ పోసిన ధాన్యం అక్కడే నిల్వ ఉండిపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడిచినా ఇప్పటికీ సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఓ వైపు అకాల వర్షాల భయంతో రైతులు రోజులు గడుపుతూ కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని,తేమ శ్నాత వచ్చినా సరైన విధంగా కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులకు ఎలాంటి ఆదరణ లేకుండా పోయిందని, సమయానికి యూరియా,రైతుబంధు సాయం అందించడంలో కూడా విఫలమైందని అన్నారు. ఇప్పుడు పండించిన ధాన్యం సరైన సమయానికి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మరింత నష్టపోతున్నారని, ఎప్పుడైనా వర్షాలు పడితే వరి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వెంటనే అధికారులు స్పందించి వేగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే కొనుగోలు నత్తనడకన జరగడం గూర్చి అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించి,వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమలో సర్పంచ్ లు పుల్ల సాయగౌడ్,చిట్యాల రాజారా ్వ, మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన కాదు.. ప్రజా ధనం లూటీ పాలన.!

## - బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం కాదని, అది ప్రజాధనాన్ని లూటీ చేసే పాలనగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెళ్ల నవీన్ విమర్శించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నా రని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెర వేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, నిరుద్యోగ భృతి, మహిళలకు, విద్యార్థులకు ప్రకటించిన కుట్టు మిషన్లు, స్కూటీల పథకాలు ఇప్పటికీ అమలు కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. ప్రజల ఆశలను వమ్ము చేస్తూ, ప్రజాధనాన్ని వృథా చేస్తున్న ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ధోనికెళ్ల నవీన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోడ్ల ఆనంద్, సెక్రటరీ పుడుకారపు దివ్య కిషోర్ రెడ్డి, అలాగే బీజేపీ నాయకులు జుంగోజి అనిల్ గౌడ్, గోపనవేణి రమేష్ యాదవ్, లోలపు అనిల్ కుమార్, బత్తుల జగదీష్, పాసికంటి శ్రీనివాస్, సంకు ప్రసాద్, భోగ దత్తు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహానికి 2కిలోల వెండి కానుక



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో సీతరామాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి వెండి కవచం చేయించడానికి గ్రామానికి చెందిన పుర్రె నరేష్, ప్రైవేట్ ఇంజనీర్(గల్ఫ్)సుమారు రూ.5లక్షల విలువ గల 2కిలోల వెండిని శనివారం కానుకగా సమర్పించారు. ఈసందర్భంగా ఆలయ సహాయ అర్చకులు చిరంజీవి కి వెండిని అప్పగించగా.. అర్చకులు నరేష్ కుటుంబికులకు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. ఈకార్యక్రమలో సర్పంచ్ చిట్యాల రాజారా ్వ, ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,నాయకులు పూంద్ర నారాయణ,మగ్గిడి భూమారెడ్డి, కుంట గంగరెడ్డి,నేరెళ్ళ శంకర్,చౌటుపల్లి అంజయ్య, దుద్దుల తిరుపతి, నేరెళ్ల లక్ష్మణ్,పుర్రె నర్స య్య,నేరెళ్ల సృజన్,బండ శ్రీనివాస్, మొండి మహేష్, తదితరులు పాల్గొన్నారు. నరేష్ ను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్.. గ్రామానికి చెందిన పుర్రె నరేష్ గతంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ తరగతి గది నిర్మాణానికి పూర్తి ఆర్థిక సహాయం అందించి, ప్రస్తుతం ఆంజనేయ స్వామి విగ్రహానికి 2కిలోల వెండి కానుకగా సమర్పించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా నరేష్ ను ఎమ్మెల్యే సంజయ్ గ్రామంలో శాలువాతో సత్కరించారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఐ కి సన్మానం



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మెటుపల్లి సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు ను పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈసంద ర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ.. మెటుపల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనాథ్ ఆటో స్టోర్‌లో భారీ అగ్నిప్రమాదం

## ఘటన స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లిలోని శ్రీనాథ్ ఆటో స్టోర్‌లో శనివారం ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో షాపు పూర్తిగా కాలిపోవడంతో భారీ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఘటన విషయం తెలిసిన వెంటనే టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాలిపోయిన షాపును పరిశీలిస్తూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన నాయకులు వారికి ధైర్యం చెప్పి, తక్షణ అవసరాల కోసం సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# గంగపుత్ర గుండ్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మెట్‌పల్లి డివిజన్ , ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో గంగపుత్ర గుండ్ల సంఘం నూతన అధ్యక్షుడిగా సుంకేటి విజయ్‌ను సంఘ సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సుంకేటి గంగాధర్, వాల్గొట్ విజయభాస్కర్, ఆర్మూర్ నరసయ్య, సుంకేటి రమేష్‌లను నియమించారు. సంఘ అధ్యక్షుడిగా సుంకేటి విజయ్ , ఉపాధ్యక్షుడిగా వాల్గొట్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా సుంకేటి ధర్మరాజు, కార్యదర్శిగా వాల్గొట్ కమలాకర్, కోశాధికారిగా సుంకేటి గణేష్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఆర్మూర్ గంగాధర్, ఆర్మూర్ అనిల్, వాల్గొట్ సోమేశ్వర్, అర్మూర్ల నరేష్, ఆర్మూర్ గిరిధర్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆర్మూర్ (టాటా) నరసయ్య, వాల్గొట్ గంగాధర్, చిట్యాల అశోక్, వాల్గొట్ కృష్ణప్రసాద్, చిట్యాల రాణ ప్రతాప్, ఆర్మూర్ రవి, వాల్గొట్ మహేష్, సుంకేటి నితిన్, చిట్యాల అరుణ్, ఆర్మూర్ అరుణ్, వాల్గొట్ రాహుల్, వాల్గొట్ నితిన్, వాల్గొట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాస్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి డివిజన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా శ్రీ డి. శ్రీనివాస్ గౌడ్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ కార్యాలయ అధికారులు ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మున్సిపల్ సేవలను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో పూజలకై మంత్రికి వినతి



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల హనుమాన్ ఆలయంలో నిత్య పూజలకు అనుమతి ఇవ్వాలని హుస్నాబాద్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గణపతి హనుమాన్ మందిరం కమిటీ తరపున శనివారం వినతిపత్రం అందచేశారు.ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల హనుమాన్ దేవాలయానికి నిత్య పూజలు చేయక పోవడం బాధాకరమని..తక్షణమే పూజలకు అనుమతి ఇవ్వాలని మంత్రి ని కోరగా.. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నిత్యపూజ అవకాశం ఇస్తామని తెలిపారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గట్టడి విజయ్, సభ్యులు చర్లపల్లి హనుమాన్లు గౌడ్,పూదరి నర్సా గౌడ్,నాంపల్లి గట్టయ్య, చిట్యాల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌హాజరైన ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద సిరిసిల్లలో నియోజకవర్గస్థాయి సభ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వీడియోపాటను ప్రదర్శించారు. ఐదుగురికి నేతన్నలకు భద్రత రూ. ఐదు లక్షల చొప్పున, నేతన్నకు భరోసా కింద రూ.2 లక్షలకు పైగా విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల బాధ్యులకు శానిటరీ నాప్కిన్స్ ఇన్సీనేటర్స్, దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేశారు . జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇప్పటిదాకా అమలు చేసిన పథకాలు, భవిష్యత్ లో చేపట్టనున్న పనులపై ప్రణాళికలు రూపొందిస్తు న్నామని తెలిపారు. ఇప్పటికే గ్రామ, మండల సభలు నిర్వహించామని, సర్పంచులకు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్స వాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ,



ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుద్యం,మరమ్మత్తు పనులు చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసీడింగ్స్, అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాలు, స్కూల్ విద్యార్థులకు ఇన్సీనేటర్స్ పంపిణీ చేశారు. 1968 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయి రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. మహిళా సంఘాలలోని సభ్యులకు ఇంటి నిర్మాణానికి రుణం ఇప్పిస్తామని వెల్లడించారు. రైతులు సన్న రకం వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలని, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సహకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలు, వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్మన్లు సబేరా బేగం, తలారి రాణి, రాములు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల వాసుల మృతి తీరని లోటు

### ఎమ్మెల్యే కేటీఆర్ఉస్మానియాలో మృతుల కుటుంబాలకు పరామర్శ

### .. పార్టీ అండగా ఉంటుందని హామీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం రోజున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఆరుగురు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన చెందారు.శనివారం ఉదయం కేటీఆర్ ఉస్మానియా ఆసుపత్రికి చేరుకుని మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోస్టుమార్టం ప్రక్రియను పర్యవేక్షి స్తున్న వైద్య అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసు ుకునా ్నరు.అనంతరం ఆసుపత్రి వద్ద ఉన్న మృతుల కుటుంబ సభ్యు లను కేటీఆర్ పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో పార్టీ పరంగా, వ్యక్తిగతంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. స్వయంగా తమ ప్రాంత వాసులను ఇలాంటి స్థితిలో చూడటం తనను కలచివేసిందని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తును అందిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్స వాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2కే రన్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి, యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ సమాచారాన్ని 8712671111 నంబర్‌కు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారుఅరైవ్ అలైవ్‌ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు, క్రీడాకారులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గోవిందా.. గోవిందా.. గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం శనివారం కన్నుల పండువగా సాగింది. బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవం పై ఊరేగించారు. దారి పొడవునా భక్తులు స్వామి వారికి మంగళహారతులు కట్టు కానుకలను సమర్పించి నిరాజనాలు పలికారు. రథోత్సవం పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారి రథోత్స వం నిర్వహించారు. రథోత్సవం అనంతరం అన్న ప్రసాదం అందజేశారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది. రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు నీటి సౌకర్యం ఏర్పాట్లు చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలం రామానుజాపురం గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. మల్లారెడ్డిపేట రైతు వేదికలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుధా రాణి, టీచింగ్ అసోసియేట్ రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రైతులు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించే విధానాలను సవివరంగా వివరించారు. రైతులకున్న పలు సందేహాలను అవగాహన సదస్సు ద్వారా నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఆయిల్ పామ్ క్లస్టర్ ఇంచార్జ్ డి. హరీష్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, ఉప సర్పంచ్ బాబు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాన్ విశాల్ రాజు, ఎం.డి. రిజ్వాన్, ఇబ్రహీం లతోపాటు రైతులు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో శుభోదయ విద్యార్థుల ప్రభంజనం.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం,సిరిసిల్లలోని ప్రగతి విద్యాలయం విద్యార్థులు ఇటీవల వెలువడిన పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రదీప్ 577, సంజన 570 విద్యార్థుల్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత చదువులు చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,మనోహర్,సాయి ప్రియ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.. .




## టెన్త్ విద్యార్థికి సర్పంచ్ సన్మానం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ గొట్ల ఎల్లయ్య యాదవ్ కూతురు గొట్ల రితిక పదవ తరగతిలో 585 మార్కులు సాధించడం పట్ల సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్ విద్యార్థిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థికి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్, ఉపసర్పంచ్ గొట్ల ఎల్లయ్య,గొట్ల ఐలయ్య,గొట్ల మధు, రాజు,కిషన్,భాను,కిషన్,శంకర్ రెడ్డి,దేవయ్య, అభి పాల్గొన్నారు..

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి ఆధ్వర్యంలో ఎంపీడీవో లక్ష్మీ ్మనారాయణ చేతుల మీదుగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు,విరుధాన్యాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకొని,ఉదయం పూటనే పనులు తొందరగా ముగించుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ సహకారముతో సీ సీ కెమెరాల ఏర్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీం ఖాన్ పేట గ్రామ పరిధిలోని ఎర్రన్నపల్లె లో ఉన్న పెద్దమ్మ ఆలయములో ఏర్పాటు చేసిన సీ సీ కెమెరాలను రూరల్ సీ ఐ నాగేశ్వర్ రావు,ఎస్ ఐ అశోక్ శనివారం ప్రారంభించారు.మండలములో గతములో జరిగిన వరుస చోరీల దృష్ట్యా ఉప సర్పంచ్ గద్దమీది పద్మ సహకారముతో ఏర్పాటు చేశారు.సి ఐ మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంతే కాకుండా యువత డ్రగ్స్,ఆన్లైన్ గేములకు అలవాటు పడవద్దని తెలిపారు.వాటి కుటుంబాలు వీధిన పడతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఆలయ కమిటీ సభ్యులు,పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ రామిరెడ్డి వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ రాంరెడ్డి 10 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని పిల్లలందరికి ఉచిత నాణ్యమైన విద్యను అందించే బాధ్యతనుండి తప్పించుకోవాలని చూస్తున్నదన్నారు . ప్రభుత్వ పాఠశాలలను సాధ్యమైనంత త్వరగా మూసేసి కార్పొరేట్ వారికి అప్పగించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యారంగంలో టీచర్ల సంఖ్యను తగ్గించి టెక్నాలజీ పేరుతో ఉపాధ్యాయుడు లేని విద్యా విధానం తీసుకువచ్చే నూతన పోకడలు ప్రమాదకరమని హెచ్చరించారు. గత 15 సంవత్సరాల కాలంలో దేశంలో 2 కోట్ల పాఠశాలలు మూసివేశారని తద్వారా పిల్లలందరికీ చదువులు చెప్పించే బాధ్యత నుండి తప్పుకోవడం జరుగుతుందన్నారు. బీజేపి అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో 20వేల మంది రెగ్యులర్ టీచర్లను తొలగించి కేవలం 7000 జీతంతో లక్ష మందికి పైగా కాంట్రాక్ట్ టీచర్లను కొనసాగిస్తున్న దుస్థితి ఉన్నదని తెలిపారు .అదే తరహాలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ నివేదిక కూడా సూచనలు చేసిందని ఉపాధ్యాయుల నియామకాలు తాత్కాలిక పద్ధతిలో ఉండాలని సూచించడం అత్యంత అన్యాయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్ , ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , కోశాధికారి లక్ష్మారెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు శాంతి కుమారి , వెంకటేశం , సోమయ్య , జ్ఞాన మంజరి, వైశాలి, సత్యానంద్, రవికుమార్, యాకయ్య,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేందర్ , జంగిటి రాజు లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..సాగు మెళకువలపై అవగాహన

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సదస్సులో రైతులకు సాగుపై కీలక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వృక్ష ప్రజనన శాస్త్రవేత్త డా.బి.శ్రీనివాస్ మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు నీటి యాజమాన్యంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా వరి పంటలో కీలక దశలలో మాత్రమే నీటి తడులు ఇస్తూ నీటిని ఆదా చేయడంతో పాటు అధిక దిగుబడి సాధించే మార్గాలను వివరించారు.భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి పద్ధతులను పాటించాలని,సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియా వాడాలని సూచించారు.అధికంగా యూరియా వాడితే పురుగులు,తెగుళ్ల ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యం ఏర్పడి పెట్టుబడి భారం పెరుగుతుందని హెచ్చరించారు.విత్తన శుద్ధి చేసుకోవడం, ఎరువులు కొన్నప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి టి.రవళి మాట్లాడుతూ,వరి కోసిన తర్వాత పొలంలో అవశేషాలను కాల్చకుండా నేలలోనే కలియదున్నాలని సూచించారు. వేసవిలో లోతు దుక్కులు దున్నడం ద్వారా చీడపీడల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు.కేవలం వరి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలే కాకుండా పామాయిల్ సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు గడించవచ్చని సూచించారు. రైతులు,శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ పర్యావరణ హిత వ్యవసాయం చేయాలని కల్లెడ గ్రామ సర్పంచ్ సిహెచ్ గంగోత్రి పరశురాం గౌడ్ రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో కల్లెడతో పాటు,అనంతారం, గుట్రాజ్పల్లి, హబ్సి పూర్,సోమాన్ పల్లి,సంగంపల్లి,తక్కళ్ళపల్లి గ్రామాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన ఉపాధ్యాయ సంఘం అభ్యాస వర్గం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అభ్యాసవర్గం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణా కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రధానంగా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ వర్క్‌షాప్‌లో పలువురు విద్యా రంగ నిపుణులు కీలక మార్గనిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అనుసరించాల్సిన ఆధునిక బోధనా పద్ధతులు,విద్యా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి.ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాలల స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు పోషించాల్సిన పాత్రపై ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కల్పించారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, భారతీయ సంస్కృతి,సంప్రదాయాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ వాటిని విద్యా బోధనలో అంతర్భాగం చేయాలని



వక్తలు సూచించారు.ఈ అభ్యాసవర్గం ద్వారా పొందిన నూతన ఆలోచనలను,సృజనాత్మక బోధనా విధానాలను భవిష్యత్తులో తమ పాఠశాలల్లో అమలు చేసేందుకు ఉపాధ్యాయులు సంసిద్ధత వ్యక్తం చేశారు.ఈ ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి పెంటయ్య,మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి పాల్గొని ప్రసంగించారు.వీరితో పాటు గుర్రాల ప్రేమ్ కుమార్,మహేష్,వెంకట రమణ,నవీన్, శివ,శృతి,రేణుకా,శ్రీలత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా అమరేశ్వర్ , ముస్కు జయపాల్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా అమరేశ్వర్ , ముస్కు జయపాల్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సంఘం ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా వైద్యురాలు అరుణ వ్యవహరించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ వైద్యుల సంఘానికి సంబంధించిన కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారి తెలిపారు.. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగగా వైద్యులు అమరేశ్వర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వైద్యులు ముస్కు జైపాల్ రెడ్డి, కోశాధికారిగా గొడికే నవీన్ లతో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వైద్యుల సేవా సమస్యలు, సిబ్బంది కొరత, పని ఒత్తిడి, మౌలిక సదుపాయాల లోపం, భద్రతా అంశాలు, ప్రమోషన్లు, వేతనాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేయనున్నట్లు వెల్లడించింది.సమావేశంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల మెరుగుదల కోసం వైద్యుల సమస్యల పరిష్కారం కీలకమని అభిప్రాయపడ్డారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యలపై అధికారులతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలు అన్వేషించనున్నట్లు పేర్కొన్నారు.



# జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి సర్వీస్ రిమూవల్

## ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ అధికారి ఎం.హరీష్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై వచ్చిన అధికార దుర్వినియోగ ఆరోప ణలు నిజమని తేలడంతో విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు. మహిళా ఉద్యోగులపై వేధింపులు, హాజరు రికార్డుల్లో మార్పులు చేయడం, డ్యూటీ విషయంలో ఇబ్బందులు పెట్టడం వంటి పలు ఆరోపణలపై డీసీపీవో హరీష్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గతంలోనే 2013 వర్క్‌ప్లేస్ హరాస్మెంట్ చట్టం కింద హరీష్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు మొదట మందలించి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అయితే ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడం మళ్ళీ ఫిర్యాదులు అందటంతో కంప్లైంట్స్ కమిటీ సమగ్ర విచారణ చేపట్టింది. ఆయన పై ఆరోపణలు నిజమేనని తేల్చిన కమిటీ జిల్లా అధికారులకు రిపోర్ట్ అందజేశారు. దీంతో కలెక్టర్ సత్యప్రసాద్.. డీసీపీవో హరీష్ బాధ్యతలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, సంబంధిత బాధ్యతలు, రికార్డులను జిల్లా వెల్ఫేర్ అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ఈ ఘటనలో హరీష్ పై కొన్ని రోజుల నుండి జరుగుతున్న విచారణలో బాధితులకు న్యాయం జరిగిందని జిల్లాలో పలువురు చర్చించుకుంటున్నారు.

# జగిత్యాల వార్త

# జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. భాస్కర్

## -శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆడెపు భాస్కర్ ని శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్ మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందు వరుస లో ఉంచేలా పనిచేద్దామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రవి కుమార్, రాజేశం, ప్రమోద్, పవన్, ఆయూబ్, మమత, శైలజ, శ్రావణి, సరోజన, చంద్రమోహన్, నరేష్, ఆనంద్, రవి, లచ్చయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి నివేదిక సభకు హాజరైన సర్పంచుల

# పోరం మండల అధ్యక్షుడు రాజగోపాల్ రావు

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజగోపాల్ రావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో నిర్వహించిన "నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన ప్రగతి నివేదిక" కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యే తో కలిసి వేదిక పంచుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు రాజగోపాల్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అద్భుతంగా అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు మరియు ఇతర అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు.సామాన్య ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రజాపాలన ఒక గొప్ప వేదికగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా రాజగోపాల్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షులుగా రవీందర్

## -జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ వెల్లడి

**జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా చిట్ల రవీందర్ ఎన్నికయ్యారు.శనివారం జగిత్యాల జిల్లా సంఘం అధ్యక్షులు చెదలు సత్య నారాయణ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరు గగా ఇందులో చిట్ల



రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారని జిల్లా అధ్యక్షులు తెలిపారు.జగిత్యాల ఎ పోచమ్మ వాడకు చెందిన రవీందర్ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే మున్నూరుకాపు సంఘంలో చురుకుగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం పటిష్టతకు పాటుపడు తానని, అందరి సహాయ సహకారాలతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## రైతు వేదికలో... రైతు వారము కార్యక్రమాలు

**ఈనెల 4 తేదీ, నుండి 9 వరకు.. జిల్లా వ్యవసాయ శాఖఅధికారి భాగ్యలక్ష్మి**

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతు వేదికల్లో రైతు వారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి .. శనివారం పత్రికా ప్రకటన ద్వారా



తెలిపారు. ఈ నెల 4న నుండి 9 వరకు గ్రామాలలోని రైతు వేదికల్లో రైతు వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. 4 న, నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యజమాన్యం, పకృతి వ్యవసాయం. 5న, ఉద్యాన పంటల, ఆయిల్ ఫామ్ సాగు, విస్తీర్ణం పెంపుదల, ప్రత్యా మ్నాయ పంటల సాగు, 6న, బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటల రుణాలు, సహకార సంఘాల ఎఫ్ పి ఓల ద్వారా సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు. 7న వ్యవసాయ క్షేత్రాలు, పౌర విద్యుత్ కేంద్రాలు, పీఎం కుసుమ్ వ్యవసాయంత్రీకరణ డ్రోన్స్. 8న, పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, పశు జాతి అభివృద్ధి, దూడల ప్రదర్శన, గడ్డి విత్తనాలు, వేసవిలో పశు సంరక్షణ, మత్స్యశాఖ చెరువుల్లో కలుపు మొక్కల నివారణ, వ్యాధుల నియంత్రణ, అదికోత్పత్తికి చర్యలు. 9న పౌరసరఫరాల శాఖ వినియోగదారుల కోరుకునే సన్న వరి రకాల సాగుపై రైతులకు అధికారులు అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు రైతు వారం కార్యక్రమంలో పాల్గొనే విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ్మ కోరారు.

## సమన్వయంతో అందరూ కలిసి పని చేస్తే అద్భుత ఫలితాలు

**-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సమన్వయంతో అందరూ కలిసికట్టుగా పని చేస్తే అద్భుత ఫలితాలు ఉంటాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు మౌలిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. పేదలకు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు వెంటనే కేటాయించాలని, ఇళ్ల ఎంపికలో ఎమ్మెల్యేను కూడా భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులు లేకపోవడం, మందుల కొరత తీవ్రంగా ఉండటం పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ అమృత్ పథకం కింద ఉన్న రూ. 33 కోట్ల నిధులతో పనులు ఆలస్యం చేయకుండా, ఎమ్మెల్యే ప్రతినిధులతో సమన్వయం చేసుకుని వెంటనే ప్రారంభించాలని అన్నారు. హుజురాబాద్ క్యాంప్ లోని ఎంవిఐ ఆఫీస్, ఎంజెపి స్కూల్‌లకు నీటి కనెక్షన్, మోరి సదుపాయం లేదని, వెంటనే సౌకర్యం కల్పించాలన్నారు. వీణవంక మండలంలోని మామిడాలపల్లి - కోర్కల్, నాగంపేట్, బూజునూర్ రోడ్ల మరమ్మతులు తక్షణమే ప్రారంభించాలని, కమలాపూర్ బస్టాండ్ లో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఇల్లంతకుంటలో మక్కల కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని, ఇల్లంతకుంటలో ప్రారంభించిన రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులు శిలా పలకం ఏర్పాటు చేయాలన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే కేసిఆర్ కిట్టు పథకాన్ని మళ్లీ ప్రారంభించాలని, లేకుంటే పేరు మార్చి అయినా అమలు చేయాలని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే, పంటలకు, వ్యవసాయానికి కీడు చేసే హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా నేతన్న భద్రత పథకం కింద 5 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 25 లక్షలు అందజేశారు. ఆర్థిక పునరావాస పథకం కింద 2 కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున మొత్తం 1.50 లక్షలు అందజేశారు. 7 మంది అనాథ పిల్లలకు అనాథ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ బాబు, డిఆర్డిఓ శ్రీధర్, ఏసీపి వాసంశెట్టి మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, ఏడిఏ గూండా సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో తూర్పాటి సునీత, డి. రాజమల్లు, బి. భాస్కర్, మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, సిడిపిఓ సుగుణ ప్రభావతి, ట్రాన్స్ కో డిఈ లక్ష్మారెడ్డి, డిఎల్పిఓ శ్రీనివాస్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పల్లె మీద చౌరస్తాలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు పాల్గొని, మండల కాంగ్రెస్ నేతలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన యువజన నేత బుర్ర శ్రీకాంత్ గౌడ్ పార్టీకి ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్ ,మీస సత్యనారాయణ, రామడుగు హరీష్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ధ్యావ శ్రీనివాసరెడ్డి, బండి మల్లేశం, కొండ్ర సురేష్, రమణ , యేనగంటి శ్రీకాంత్, కనకం రాకేష్, బందల మహేందర్, నాయకులు పాల్గొన్నారు

## ఉప్పల్‌లో వైభవంగా హనుమత్ సమేత సీతారాముల శోభాయాత్ర

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో, హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన శ్రీ హనుమత్ సమేత సీతారామచంద్ర స్వామి దివ్య శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ప్రారంభమైన ఈ యాత్ర, పూలమాలలు, విద్యుత్ దీపాలతో అద్వితీయంగా అలంకరించిన రథంపై కొలువుదీరిన



సీతారామలక్ష్మణ, హనుమంతుల ఉత్సవ విగ్రహాలతో పురవీధుల గుండా ముందుకు కదిలింది. భక్తుల కోలాట నృత్యాలు, భజన బృందాల సంకీర్తనలు, యువకుల "జై శ్రీరామ్, జై హనుమాన్" నినాదాలతో ఉప్పల్ గ్రామం మొత్తం రామనామ స్మరణతో మార్మోగింది. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలుకగా, యువత కాషాయ జెండాలతో యాత్రకు నూతన శోభ తీసుకొచ్చారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ శోభాయాత్ర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్దకు చేరుకోవడంతో పరిసమాప్తమైంది. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తి పారవశ్యం కనిపించింది.

## శ్రీ వెంకటేశ్వరస్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే......

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలకేంద్రములో శ్రీ లక్ష్మి బ్రహ్మోత్సాలలో భాగంగా శనివారం రథోత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై వేంకటేశ్వర ఆలయములో న శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.






## రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**కలెక్టర్ చిత్ర మిత్రా**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిత్రా, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గంగాధర మండలం ఇస్లాంపూర్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా ఆర్డిఓ మహేశ్వర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్ ఇన్చార్జిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. తేమశాతం చూసే పద్ధతి, రిజిస్టర్ పరిశీలించారు. కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణ వారోత్సవం సందర్భంగా, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ ఈగల్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ చైతన్య కాలేజీలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఈగల్ టీం డీఎస్పీ శ్రీ ఉపేందర్ , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సరస్వతి ,



బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ శ్రీమతి ధనలక్ష్మి ్మ , ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ , డీసీపీవో పర్వీన్ , 1098 జిల్లా కోఆర్డినేటర్ ఎ. సంపత్ యాదవ్ , ఈగల్ టీం సి.ఐ రఫీ అతిథులుగా పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రసాద్ , తిమ్మాపూర్ ఎక్సైజ్ సి.ఐ బాబా , ఎస్.ఐ శ్రీకాంత్ , ఎల్ఎమ్‌డీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎం.డి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టిజెఎస్ ప్లీనరీని విజయవంతం చేయండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 12న హైదరాబాద్ లో తెలంగాణ జన సమితి పార్టీ 4వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో ప్లీనరీ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో నిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ టీజేఎస్ అని అన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో పార్టీ పెట్టినప్పటి నుండి ప్రజాపక్షాన నిలుస్తుందని అన్నారు. ధన ప్రవాహంతో సంబంధం లేని నైతిక రాజకీయాల కోసం టీజేఎస్ కృషి చేస్తోందని అన్నారు. ప్లీనరీ సమావేశానికి జిల్లా నుంచి కార్యకర్తలు, నాయకులు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, జిల్లా అధ్యక్షులు మోరె గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె సతీష్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, సాయి పాల్గొన్నారు.



## కో ఆప్షన్ ఎన్నిక వాయిదా.....

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కో ఆప్షన్ ల ఎన్నిక ప్రక్రియ శనివారం నిర్వహించగా కోరం లేక ఎన్నిక వాయిదా పడినట్లు మున్సిపల్



చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కో ఆప్షన్ లకు గాను 26 దరఖాస్తులు రాగా అందులో 22 ఆమోదించబడ్డాయని, వారికి ఎన్నిక నిర్వహించగా కోరం సభ్యులు లేకపోవడంతో చైర్మన్ మొలుగు ప్రశాంత్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఎన్నిక తేదీ కౌన్సిల్ సభ్యుల సమావేశ అనంతరం తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి,టిపిఓ శ్రీధర్,టిపిఎస్ రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ వాణీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.....

**ఆలయఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమని మృతి చెందిన



కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ప్రభుత్వాన్ని కోరారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను" తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు వెంటనే ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటేష్ ను సన్మానించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ నుండి జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటేష్ ని శనివారం జమ్మికుంట పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాములవారి ముత్యాల తలంబ్రాలు అందజేసి, స్వామి వారి మేమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా రామారావు సిఐ వెంకటేష్ ను ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రావాలనీ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, గోపాల్ రెడ్డి ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం,యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్కటి సంజీవరెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ లో



శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎక్కటి సంజీవరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారులకు కమిటీ ఏర్పాటు విషయం మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పై ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ త్వరలో కేకే కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొమ్మకంటి మహేంద్రా చారి,తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెండెం సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన కమిషనర్ ల బదిలలో శనివారం నూతనంగా బదిలీపై వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామి



బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయనను మున్సిపల్ సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం...

**వేంకటేశ్వరుని దర్శించుకున్న యఫ్ టివి అధినేత.**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శని వారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి యఫ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి హాజరు కాగా ఆలయ అర్చకుడు సతీష్ శర్మ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలోని వెంకటేశ్వరునికి, రథం పై ఆసీనులైె వెంకటేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## బదిలీపై వెళ్ళిన కమిషనర్ కు వీడ్కోలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిన



మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ను మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ గత రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుంచి జమ్మికుంట పట్టణ పేరును రాష్ట్రంలో పరిచయం చేసిన వ్యక్తి అని మున్సిపల్ అధికారులు కొనియా డారు. పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లలో రెండు పర్యాయాలు రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలో నిలిపిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ ,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ ఎన్నిక వాయిదా..

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించవలసిన కోఆప్షన్ ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి కో ఆప్షన్ పోటీకి వచ్చిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగి ఉండడంతో పాటు వారి అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని సామాజిక సమతుల్యత పాటించవలసిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించే విధంగా విధంగా ఉండాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 19 మంది అభ్యర్థులు ఉండడం వల్ల



ఎన్నిక ప్రక్రియలో కీలకమైన ఎ పిక్ ధ్రువీకరణను సక్రమంగా పారదర్శకంగా నిర్వహించడం కోసం సమయం తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఎన్నిక ప్రక్రియలో ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ముందు కు వెళ్తామని పేర్కొన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోపాటు సీనియర్ నాయకులతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేయ డంతో పాటు ప్రజలకు పాలకవర్గం మీద ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన చేసి కో ఆప్షన్ ఎన్నికను పారదర్శకతతో నిర్వహిస్తామని చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో చలివేంద్రం.....

వీణవంక, ప్రభాత వార్త:

వీణ వంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామములో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో శనివారం వ్యవస్థాపకుడు గోనెల సమ్మయ్య చలివేంద్రం ఏర్పాటు చేయగా, దీనికి ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎలాంటి చల్వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వంద మజ్జిక ప్యాకె ట్లు పంపిణీ చేశారు. ఈ. కార్యక్రమములో మాజీ సర్పంచ్ మేకల ఎలా రెడ్డి,ముద్దసాని విద్యాసాగర్,మండల ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్,కారోబారు మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**శాఖల వారీగా సమస్యల పరిష్కారం**

**ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ**

**అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా**

**పకడ్బందీ చర్యలు**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



గంగాధర,ప్రభాత వార్త :

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు శనివారం గంగాధర మండలం పావయ్య పల్లెలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నియోజకవర్గ స్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్,వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్త్రీ శిశు సంక్షేమం, స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు జిల్లా మండల గ్రామస్థాయి నుండి భారీగా దరఖాస్తులు పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులు అంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు వివిధ శాఖల అధికారులు నియోగ వర్గం లోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు రైతు బీమా, కల్యాణ లక్ష్మి ్మ,రైతు భరోసా, మహాలక్ష్మి ్మ,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయుత పెన్షన్లు,అంగన్వాడి కేంద్రాల సేవలు,ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు గతంలో రేషన్ దుకాణంలో దొడ్డు బియ్యం ఇచ్చేవారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి ్మ, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జారి తదితర పథకాలు త్వరలో ప్రవేశపెట్టే పథకాలను వివరించారు. గత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరేనని చెప్పిందని సన్న రకాలకు 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జేఎన్టీయూ ఇస్తే...నేడు మరిన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతాన ని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండితో పాటు వేములవాడ నియోజక వర్గాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయి అన్నారు. ఈ ప్రాజెక్టుకు భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేశారని మరో 20 కోట్లు త్వరలో విడుదల అవుతాయని పేర్కొన్నారు.వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు మాకు దేవుళ్లతో సమానమని నన్ను గెలిపించినందుకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో కేంద్రాలను తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరి ఇష్టానుసారం తూకంలో కోతలు విధించొద్దని ఆదేశించారు. సర్పంచ్ లు గ్రామ అభివృద్ధిపై దృష్టి సాధించాలని, ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని ఎన్నికల తర్వాత పూర్తి అభివృద్ధిపై దృష్టి సారించాలని నూతన సర్పంచులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరానికి కృషి చేస్తానన్నారు.

## చొప్పదండి వార్త



## తీవ్రమైన ఎండలు... రస్నా పంపిణీ చేసిన యువత

చొప్పదండి,ప్రభాతవార్త:



విపరీతమైన ఎండ దంచి కొడుతున్న నేపద్యంలో ప్రజలు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ ఇంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసర పనులకు తప్పనిసరి బయటికి రావాల్సి న పరిస్థితుల్లో ప్రధాన కూడళ్లలో దాహార్తి తీర్చేందుకు యువత ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం చొప్పదండి పట్టణంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూతురు రిషిక శ్రీ జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఇలా ఆధ్వర్యంలో చల్లటి రత్నాలు ప్రయాణికులకు, ప్రజలకు పంపిణీ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 13వ వార్డు క్రికెట్ జట్టుకు జెర్సీలు పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలో ప్రతి ఏటా ఐపిఎల్ తరహాలో సిపిఎల్, చొప్పదండి ప్రీమియర్ లీగ్ పేరిట నిర్వహిస్తున్న సీజన్ 5 పోటీల సందర్భంగా 13వ వార్డు క్రికెట్ జట్టుకు వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ జెర్సీలను, క్రికెట్ బ్యాట్ లను అందజేశారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఈ లీగ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కప్పును కైవసం చేసుకోవాలని కుమార్ కోరారు. 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, మూడో వార్డ్ కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రవణ్ కుమార్ తోపాటు జట్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

గంగాధర,ప్రభాత వార్త :



మండల పరిధిలోని నాగిరెడ్డి పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామాలయం గుడి నిర్మాణానికి అభివృద్ధి పనుల కొరకు సామాజికవేత్త తుడి లచ్చన్న తన వంతు సహాయంగా 20వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మండలంలోని తాడిజేర్రి గ్రామానికి చెందిన పేదింటి ఆడపిల్ల వివాహానికి మానవతా హృదయంతో వివాహ ఖర్చుల కొరకు పదివేల రూపాయలు వారి తల్లి గుంటుకు మమత కు అందజేశారు. టీ ఎల్ యువసేన సభ్యులు ,గ్రామ యువకులు, పాల్గొన్నారు

## దేవాదాయ శాఖ మంత్రి సురేఖకు పెద్ద జయంతి ఆహ్వాన పత్రిక అందజేత

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 10 నుండి 12 వరకు అత్యంత వైభవంగా జరిగే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కొండగట్టు ఆలయ అధికారులు అర్చకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండ సురేఖ ను కోరారు, ఈ మేరకు శనివారం కొండగట్టు ఆలయ ఈవో ఆంజన రెడ్డి, ఆలయ అర్చకులు వరంగల్ లో మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లి పెద్ద జయంతికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు, కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపిందర్, వేద పండితులు తేజ శర్మ, ఆలయ సూపరిండెంట్ సునీల్ పాల్గొన్నారు,



## హెచ్ పి వి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్**

రామడుగు, ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ హెచ్ పి వి వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించారు . ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హెచ్ పి వి వ్యాక్సిన్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు రామడుగు పిహెచ్ సి లో 112,గుండి గోపాలరావుపెట్ పి హెచ్ సి లో 59 ఇంజెక్షన్ లు మాత్రమే వేయడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు,వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైనారన్నారు.తక్షణమే జిల్లా యంత్రాంగం హెచ్ పి వి వ్యాక్సిన్ పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్ దళిత మోర్చా మండల అధ్యక్షుడు చంటి జితేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేష్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష ్మణ్,ఉప సర్పంచ్ లు కుమ్మరి అనిల్,సంధపలుకల మహేందర్, బీర్ల వినోద్, మాదం శివ బూత్ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, నాయకులు శేవెళ్ల అక్షయ్, పురేళ్ల శేఖర్,వడ్లూరి రాజేందర్ సాయిల్ రాకేష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఏఎన్ఎం భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం నూకలపల్లి మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఏ ఎన్ ఎం పోస్టు లో నియామకానికి ఆసక్తి గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు,ఈ ఉద్యోగానికి 18 నుండి 45 ఏళ్ల లోపు వయసు కలిగిన మహిళ అభ్యర్థులు ఇంటర్మీడియట్, నర్సింగ్ అర్హత కలిగిన ఆసక్తిగల వారు ఈనెల 4 సాయంత్రం 5 లోగా నూకపల్లిలోని మోడల్ స్కూల్లో తమ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు,

## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

**యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పర్శరామ్**

రామడుగు, ప్రభాతవార్త :



కష్టపడి చదివితే ఎవరైనా ఉన్నత శిఖరాలను చేరుకో వచ్చని రామడుగు మండల యువజన కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు అనుపురం పర్శరాము గౌడ్ అన్నారు.. ఇటీవల ప్రకటించిన పదవ, ఇంటర్ తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు పొందిన కడారి రిష్మితను, పదో తరగతిలో 570 మార్కులు సాధించి రామడుగు మోడల్ స్కూల్ టాపర్గా నిలిచిన కడారి శైలజను సత్కరించారు.ఈ సందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు మండలానికి గర్వకారణమని తెలిపారు. భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బసరవేణి అజయ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్, ఏడవెల్లి సాగర్, కడారి అంజి, అజయ్, చింటూ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సభ విజయవంతం

**విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమా అగర్వాల్ హాజరు**

**లబ్ధిదారులకు పథకాల పంపిణీ**

**శాఖల స్టాల్ల ఆకర్షణర్హులందరికీ ప్రభుత్వ పథకాలు**

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**






ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వేములవాడలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సభ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమై, అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నేతన్నలకు భరోసా కింద రూ.4,06,500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి చెక్కులు, రెసిడెన్షియల్ విద్యాలయాలకు శానిటరీ నాప్కిన్ ఇన్సినిరేటర్లు, వికలాంగులకు వీల్‌చైర్లు అందజేశారు. మహిళా సంఘాల ఫుడ్ స్టాళ్లు, వ్యవసాయ-ఉద్యాన శాఖల ఆయిల్ పామ్ ఉత్పత్తులు, సన్న వరి సాగు ప్రదర్శనలు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సఖి కేంద్రం, పోషణ మాసం, బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ అంశాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు పరిశీలించారు. విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ-మండల స్థాయి సభల తర్వాత నియోజకవర్గ స్థాయి సమావేశాల ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి నిర్ణయాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, క్రీడలు-నైపుణ్య విశ్వవిద్యాలయాల ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల విషయానికి వస్తే, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, మర్రిపల్లి ప్రాజెక్ట్, మల్కపేట రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయని, మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ, పలు శాఖల సమన్వయంతో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, డ్రైవర్లకు కంటి పరీక్షలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణ, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వివరించారు. రైతులు సన్న వరి, ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మరియు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, కోనరావుపేట (నిజామాబాద్) మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఆర్డీఓ రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్ కుమార్, రూరల్ తహసీల్దార్ అబుబాకర్ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలో యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏ.టి. యాదవ్ మార్గదర్శకత్వం వహించారు. సభలో మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఫాజిల్ నగర్‌కు చెందిన శ్రీ కొండవేని తిరుపతి యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి దండవేణి నాగరాజును సభ్యులు సమ్మతితో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన యాదవ సంఘం సభ్యులు, నాయకులు నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘ బలోపేతం, యాదవుల సంక్షేమం, సామాజిక ఐక్యత కోసం సమష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ యాదవ సంఘం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు విద్యా సహాయం, పశుపోషణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గనిర్దేశం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టి సంఘాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో యాదవ సంఘం కమిటీలను బలోపేతం చేసి, అవసరమైన చోట సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ యాదవుల హక్కులు, అభివృద్ధి, ఐక్యత కోసం తమ వంతు కృషి చేస్తామని, సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# సాగు పద్ధతులపై అవగాహన

**.. నల్లగొండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖతో కలిసి కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మొక్క ప్రజనన శాస్త్రవేత్త డా. ఎన్. సంధ్య కిషోర్ మాట్లాడుతూ సాగునీటి యాజమాన్యం, పంట మార్పిడి, వివిధ వరి రకాల ఎంపికపై రైతులకు సూచనలు అందించారు. ముఖ్యంగా వరి పంటలో కీలక దశల్లో నీటి తడులు ఇవ్వడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు నీటి ఆదా సాధ్యమని వివరించారు. పంట మార్పిడి వల్ల నేల సారాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. మృత్తిక శాస్త్రవేత్త డా. ఎన్. సాయినాథ్ మాట్లాడుతూ యూరియా, ఇతర ఎరువుల సమతుల వాడకం, తెగుళ్లు, పురుగుల నివారణ, నాణ్యమైన విత్తనాల ఎంపికపై రైతులకు మార్గదర్శకాలు



ఇచ్చారు. అధిక యూరియా వినియోగం వల్ల పంటలకు నష్టం కలగడమే కాకుండా పర్యావరణ కాలుష్యం, పెట్టుబడులు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత రైతులకు పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపాలని, వేసవిలో లోతు దుక్కులు దున్నడం ద్వారా చీడపీడల నివారణ సాధ్యమని సూచించారు. గ్రామ సర్పంచ్ ఎం. మాలవిక, ఉప సర్పంచ్ జీ. శ్రీనివాస్ రెడ్డి, తిప్పాయి పల్లి సర్పంచ్ ఎల్. రాజేశం రైతులు వరి, మొక్కజొన్నతో పాటు పామాయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిన్ననాటి మిత్రులు ఏన్నాకుల అశోక్ తండ్రి ప్రముఖ వ్యాపారవేత్త ఎన్నాకుల సత్తయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

# వంద శాతం ఉత్తీర్ణత సాధించిన నూకలమర్రి విద్యార్థులు

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో శాతం వందకు వంద ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు ప్రత్యేక గౌరవం తీసుకువచ్చారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ మండల అధ్యక్షుడు వకులాబరణం శ్రీనివాస్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ పరీక్షల్లో గంగ దీక్షిత 555 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది, వర్ణిక్ 537 మార్కులు, అభినయ్ 499 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి ఈ విజయాన్ని సాధ్యంచేశాయని పలువురు అభినందించారు. సన్మాన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ రోమాల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పదవ తరగతి విజయాన్ని భవిష్యత్ ఉన్నత విద్యకు పునాదిగా తీసుకుని మరింత ఎత్తులకు చేరాలని విద్యార్థులకు సూచించారు. చదువులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, ప్రధానోపాధ్యాయులు సదానందం, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, వార్డు సభ్యులు కొమ్ము రణధీర్, సుల్తాన్ పరశురాములు, రాజు నాయక్, రోమాల తిరుపతి, రోమాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజిబాబు శనివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండలో ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తుండగా ఎండ నుండి ఉపశయనం పొందేందుకు సర్పంచి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన సర్పంచిని గ్రామస్తులు అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు జాప్యం. రోడ్డు ఎక్కిన అన్నదాత

**ప్రభాతవార్త కొనరావుపేట:**

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు జాప్యం చేస్తున్నారని రోడ్డుపై బైఠాయించిన రైతులు కొనరో పేట మండలం నిజామాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ కొనుగోలు జాప్యం జరుగుతుందని అన్నారు. లారీల కొరత వల్ల ధాన్యం తరలించడం లేదని అన్నారు. వెంటనే ఏ ఎస్సై తిరుమల్ చేరుకొని రైతులకు నచ్చదెప్పి సమస్య పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడి లారీల కొడతా లేకుండా ధాన్యం జాప్యం కాకుండా చూస్తామని ఫోన్లో అధికారులు మాటివ్వడంతో రైతులు ధర్నా విరమించారు.



మంథని వార్త

# సింగరేణి తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆర్జీ త్రీ, జి.యం

రామగిరి ప్రభాతవార్త:
రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గని ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి తల్లి విగ్రహాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అలాగే ఆర్జీ ఓసిపి2 అనే సెల్ఫీ పాయింట్లు ప్రారంభించారు.సింగరేణి తల్లి విగ్రహాన్ని, సెల్ఫీ పాయింట్ ను తయారుచేసిన కందుల శంకరయ్య, వారి టీం సభ్యులను జనరల్ మేనేజర్ సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని వేసవికాలం తగిన జాగ్రత్త చర్యలనుతీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులయం.రామచంద్రారెడ్డి, కోటా రవీందర్ రెడ్డి,


ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రటరీలు సురేష్, రామిండ్ల మనోహర్ తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు శనివారం ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరిగింది. ఎస్సీ కార్పొరేషన్ లోన్ కోసం రవాణా రంగం, ప్యాసింజర్ ఆటో, ట్రాలీ ఆటో, టూ వీలర్, పాడి గేదెల పెంపకం, మరియు సోలార్ పంప్ సెట్ల కోసం అభ్యర్థులు 95మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకో 67 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా 28 మంది గైర్హాజర్ అయినట్లు ఎంపీడీవో బద్రి శైలజ రాణి తెలిపారు. వివిధ శాఖల బ్యాంక్ అధికారులు పాల్గొని ఇంటర్వ్యూలునిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిఓ సమ్మిరెడ్డి, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ బ్యాంకు మేనేజర్ ఎల్ .గాంధీ నాయక్, ఈ.గోపికిష్ట, కె .మురళి, అసిస్టెంట్ మేనేజర్ కె.శ్రీకాంత్, బ్యాంకు అకౌంటెంట్ డి .నర్మద, డి ఈ ఎం. దిలీప్ కుమార్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త :



శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన దినోత్సవ 13 వ వార్షికోత్సవ వేడుకలు మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆలయానికి ధూప దీప నైవేద్యం పథకం మంజూరి కోసం గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సహకారంతో కృషి చేసిన గుమ్ముల సాగర్, గుమ్ముల నరసయ్యలను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ధూపదీప నైవేద్యం పథకం మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం కు దీప దీప నైవేద్యం పథకం వర్తింపజేయాలని వారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామాల గంగపుత్రులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలంలోని బుధవారంపేట గ్రామానికి చెందిన నాంసాని రామచందర్ తల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి గ్రామంలో మృతి చెందగా, మాజీ సర్పంచ్, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్దార్తి బుచ్చయ్య పటేల్ వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు తెలియజేసి, ఆత్మస్థైర్యం కల్పించి వారి కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉప సర్పంచ్ బుద్దార్తి విజయ, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11.00 గంటల ఎస్సి కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సంబంధిత బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టారు.మొత్తం 120 మంది అభ్యర్థులు వివిధ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 98 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల అర్హతలు, ఆర్థిక స్థితి, ఎంపిక చేసుకున్న యూనిట్ పై అవగాహన వంటి అంశాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా టూ వీలర్స్ 9 యూనిట్లు, త్రి వీలర్స్ 5 యూనిట్లు, సోలార్ పంప్ సెట్ 1 యూనిట్, మిల్క్ అనిమల్స్ 5 యూనిట్లకు సంబంధించిన లబ్ధిదారులను గుర్తించే చర్యలు చేపట్టారు. ఈ యూనిట్ల ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు వారి జీవనోపాధి మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీజ రెడ్డి పాల్గొని ఇంటర్వ్యూల నిర్వహణలో అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ, రుణాల వినియోగంపై అవగాహన కల్పించారు. రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరవేయడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

## డ్రాగ్ లైన్ కేబుల్ లీడ్స్ చోరీ పై తగిన చర్యలు తీసుకుంటాం

### -ఆర్.జీ.త్రీ, జి.ఎం

రామగిరి ప్రభాతవార్త:



డ్రాగ్ లైన్ యంత్రము కేబుల్ లీడ్స్ చోరీ విషయంలో సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకుంటుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం3 ఏరియాలోని ఓసిపి1 ఉపరితల గని నందు (ఓ.బి) మట్టి వెలికితీత కోసం 01041986 సంవత్సరంలో డ్రాగ్ లైన్ భారీ యంత్రాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కీ:శే:నందమూరి తారక రామారావు ప్రారంభించి, దానికి పృథ్వి భజన్ అని నామకరణం చేశారు.అప్పుడు దాని ఖరీదు సుమారు 20 కోట్ల రూపాయలు ఉంటుందని, అట్టి యంత్రము కాలపరిమితి 30 సంవత్సరాలు కాగా, సుమారుగా 33 సంవత్సరాల పాటు (ఓ.బి) మట్టి వెలికితీతలో ఎంతో తోడ్పడడం జరిగిందని, సింగరేణి సంస్థలో అత్యుత్తమ భారీ యంత్రం గా పేరు వచ్చిందని, ఇట్టి యంత్రము 2020 సంవత్సరం కాల పరిమితి అయిపోయి, దానిని ఓసిపి1 ఉపరితల గని ఆవరణలో పెట్టడం జరిగిందని, సెక్యూరిటీ పర్యవేక్షణ ఉంటుంది. ఇటీవల యంత్రం లోపల మోటర్ మరియు జనరేటర్ కు మధ్య కనక్షన్ ఇచ్చే లీడ్స్ దొంగతనం జరిగింది.దాని విలువ ఒక కోటి 30 లక్షల రూపాయలు ఉంటుందని కొన్ని వార్తాపత్రికల్లో కథనాలు రావడం జరిగిందన్నారు.అట్టి కేబుల్ లీడ్స్ స్క్రాప్ విలువ చాల తక్కువగా ఉంటుంది. వాస్తవ విలువ అంచనా వేస్తున్నామని, దొంగతనం జరిగిన తీరుపై వివరాలను సేకరిస్తున్నామని, అంతర్గతంగా కూడా విచారణ కొనసాగుతుందని, పోలీస్ కేసు కూడా పెట్టడం జరిగిందని, ఇట్టి కేసులో నిందితులు ఎవరైన కూడా కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.

## విద్యార్థుల కృషి అభినందనీయం

### -కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలం కన్నాల హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.గత రెండు సంవత్సరాలనుండి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా గొప్పది అన్నారు. శనివారం జిల్లా పరిషత్ పాఠశాల లో రెండవ టాపర్గా నిలిచి 545 మార్కులు సాధించి కన్నాల జడ్పీహెచ్ఎస్ మొదటి స్థానం లో నిలిచిన తస్మీరాను తల్లి, తండ్రి సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసారు.అలాగే శ్రీవన్, రాం చరణ్,అభిరుద్, వర్షిత్, అంజలి, అలీషా తదితరులు 500 లకు పైన మార్కులు సాధించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఇంకా ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ కీర్తన, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్‌లో గద్దలపల్లివాసికి చోటు

మంథని రూరల్ ప్రభాతవార్త:



నేషనల్ హ్యూమన్ రైట్ ఫౌండేషన్‌లో పెద్దపల్లి జిల్లా మంథని మండలం గద్దలపల్లి వాసికి చోటు దక్కింది. మంథని మండలం గద్దలపల్లికి చెందిన హర్షవర్ధన్‌ను ఎన్‌హెచ్ఆర్ ఏసీసీసీఐ నేషనల్ బోర్డు మెంబర్‌గా నియమిస్తూ ఎన్‌హెచ్ఆర్ నేషనల్ డైరెక్టర్ అతున్‌దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. హ్యూమన్ రైట్స్‌పై అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన నియామకానికి సహకారించిన నేషనల్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రిన్సిపల్ సెక్రటరీలకు ఈ సందర్భంగా హర్షవర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎన్‌హెచ్ఆర్ ఏసీసీసీఐ నేషనల్ బోర్డు మెంబర్‌గా నియామకం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రామయ్యపల్లి (బుధవారపేట) గ్రామానికి చెందిన కన్నూరి గట్టయ్య అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని మంకమ్మతోటలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కిడ్నీ సెంటర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ (డాక్టర్ రాజబోయిన యాకయ్య) ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న బాధితుడిని శనివారం మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్దార్తి బుచ్చయ్య పటేల్, గ్రామ ఉపసర్పంచ్ బుద్దార్తి విజయ పరామర్శించారు.ఈ సందర్భంగా గట్టయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గట్టయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి నెంబర్ వన్

**●ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
**●బండంపల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం**

పెద్దపల్లి, ప్రభాతవార్త: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపల్లి నెంబర్ వన్‌గా



నిలుస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలంలోని బండంపల్లి స్వరూప గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, రోగుల సంఖ్య 280 నుండి 900కు, ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు. కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎంఆర్ స్కాన్, సిటి స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా ఇస్తున్నామని వివరించారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. మే 6న వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించి 100 కంపెనీల ద్వారా 2000 మంది యువతకు ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. డీజిల్, పెట్రోల్ కొరతపై వదం తులు అసత్యమని, తగినంత నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా రెడ్డి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఆర్డిఓ బి గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం

## కోరుట్ల మ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఇబ్బందులకు



గురిచేస్తుందని,వరి పంట కోతలు కోసి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలుగా పోసినా ఇప్పటికి కొనుగోళ్లు సరిగా జరగడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని జగ్గసాగర్,ఆత్మకూర్ గ్రామాల్లో ఐకేపీ,పాక్స్ ఆధ్వర్యంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శనివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కోతలు పూర్తి చేసి తెచ్చిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉండగా,ఎక్కడ పోసిన ధాన్యం అక్కడే నిల్వ ఉండిపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడిచినా ఇప్పటికీ సక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ఓ వైపు



అకాల వర్షాల భయంతో రైతులు రోజులు గడుపుతూ కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని,తేమ శాతం వచ్చినా సరైన విధంగా కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతులకు ఎలాంటి ఆదరణ లేకుండా పోయిందని,సమయానికి యూరియా,రైతుబంధు సాయం అందించడంలో కూడా విఫలమైందని అన్నారు.ఇప్పుడు పండించిన ధాన్యం సరైన సమయానికి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మరింత నష్టపోతున్నారని, ఎప్పుడైనా వర్షాలు పడితే వరి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వెంటనే అధికారులు స్పందించి వేగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే కొనుగోలు సత్తనడకన జరగడం గుర్చి అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించి,వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు పుల్ల సాయిగౌడ్, చిట్యాల రాజారా ్మ, మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో కట్టుదిట్టమైన పోలీసు తనిఖీలు

## -గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో పోలీసు శాఖ చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బాంబ్ డిటెక్షన్, డాగ్ స్క్వాడ్ బృందం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. గ్రామంలోని ముఖ్య ప్రదేశాలన్నింటినీ కవర్ చేస్తూ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. బస్టాండ్ నుంచి అంగడి బజార్ వరకు, దుకాణాల నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు ప్రతి కీలక ప్రాంతంలో పోలీసులు జాగ్రత్తగా సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ వినియోగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మత్తు పదార్థాల గుర్తింపులో నైపుణ్యం కలిగిన కుక్కల సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రత్యేకంగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే అనుమానంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. యువతను మత్తు పదార్థాల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, సమాజంలో భద్రత కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎవరైనా నిషేధిత పదార్థాల వినియోగం లేదా సరఫరా గురించి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర అవసరమని స్పష్టం చేశారు.



# వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేసిన ఏసిపి మాధవి

**▶30 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు..**
**▶25 పెట్టి కేసులు..పత్రాలు లేని పలు వాహనాలు స్వాధీనం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి అధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఐదు ప్రధాన రహదారుల్లో మందుబాబుల ఆటలు కట్టించడానికి శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఏకకాలంలో వాహనాలు తనిఖీలు చేయడంతో విత్తుగా మద్యం సేవించిన 30 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా మరో 25మందిపై పెట్టి కేసులు నమోదు అయ్యాయి. అనేక వాహనాలను అదుపులోకి తీసుకొని దస్తావేజులు పరిశీలించగా సరియైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఏసిపి మాధవి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట ఎస్సై సతీష్, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, ఇల్లందుకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జమ్మికుంట హుజూరాబాద్, జమ్మికుంట వీణవంక రూట్, జమ్మికుంట కోరపల్లి రూట్ జమ్మికుంట వావిలాల రూట్, జమ్మికుంట ఇల్లందకుంట దారుల్లో ఆకస్మికంగా చేసిన వాహనాల తనిఖీలు పట్టణంలో సంచలనాన్ని రేపాయి. పట్టణంలో పలు బార్ లకు వెళ్ళే మందు బాబులు ఒక్కసారిగా ఇళ్ల ముఖం పట్టారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్ ప్రాంతాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట వ్యాపార కేంద్రం కావడంతో రైల్వే మార్గం ఉండడం వల్ల సుదూర ప్రాంతాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి పోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని, గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎక్కడ రవాణా జరగకుండా ముం దస్తుగా కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జమ్మికుంట, వీణవంక, వావిలాల ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా 80శాతం అరికట్టకలిగామని ఏసిపి మాధవి అన్నారు. జమ్మికుంట సర్కిల్ పరిధిలో పోలీసుల నిఘా ఏర్పాట్లు, పెట్రోలింగ్ సమర్థవంతంగా పని చేస్తున్నాయని ఏసిపి మాధవి సిబ్బందిని అభినందించారు. హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఇక నుండి వాహనాల తనిఖీలు కంటిన్యూగా జరుగుతాయని ఏసిపి మాధవి వెల్లడించారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణ 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన 48 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ .అనంతరం రోటరీ పార్క్ వద్ద చలి వేంద్రాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 900 మీటర్ల లో యావర్ రోడ్డు విస్తరణ చేయటం జరిగింది.డబల్ బెడ్ రూం ఇండ్ల లో,పట్టణం లోతాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,అమృత్ స్కీమ్ లో నిధులు ఉన్నాయి అని అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.రోటరీ పార్కు అభివృద్ధి కోసం గతంలో నిధులు కేటాయించడం జరిగింది అని గుర్తు చేశారు.కొందరు కావాలని జగిత్యాల అభివృద్ధి కి అడ్డం పడాలని చూసిన అభివృద్ధి నీ ఎవరు ఆపలేరు అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు…రాజకీయాలకు అతీతంగా అందరూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి సహకారం అందించాలని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డా.నరహరి, డి ఇ లు వరుణ్,ఆనంద్,వార్డు నాయకులు నకుమల్ల రాజు ,దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్,లవంగ రాజేందర్,వెన్నెల నరేందర్ ,లక్ష్మీ నారాయణ భరత్ ,కావేటి నవీన్ కౌన్సిలర్ లు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జయన్న ఫౌండేషన్ చేయూత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా జయన్న ఫౌండేషన్ తన దాతృత్వాన్ని చాటుకుంది. హుజురాబాద్ మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 39 మంది విద్యార్థులకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో



బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిభ అనేది కేవలం విద్యార్థుల సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఇస్తుండడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుడిపాటి సరిత లు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జయన్న ఫౌండేషన్ చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ స్కూల్ విద్యార్థినేనని, నాటి కష్టాలు తెలుసు కాబట్టే పేద విద్యార్థులకు తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే అతిపెద్ద ఆస్తి విద్యేనని, అది ఉంటేనే ప్రశ్నించే శక్తి వస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పడుతున్న కృషి వల్లే ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ కృషి చేస్తామని అన్నారు. వేసవి సెలవుల్లోగా పాఠశాలల్లో మూత్రశాలల మరమ్మతులు, ఫ్యాన్లు, ఫర్నిచర్ వంటి అవసరాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. కొత్త విద్యా సంవత్సరం నుంచి విద్యార్థినులకు ఏడాదికి సరిపడా శానిటరీ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 1000, 500 రూపాయల నగదును ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి సరిత, ఎం. తిరుమల, మాధవరావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 41వ రోజుకు చేరిన డంపింగ్ యార్డు నిరసన దీక్షలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

41 రోజులుగా డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో పద్మశాలీలు గళం వినిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన చెత్త నుండి వెలువడు రసాయనాలు భూమిలో ఇంకిపోవడం మూలంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల భూమిలోని నీరు కలుషితమై పోతాయన్నారు. ఎలాంటి పంటలు పండక పోవడమే కాకుండా కలుషిత నీరు త్రాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే డంపింగ్ యార్డ్ ను ప్రజా ప్రతినిధులు ఏ మాత్రము ఏమరుపాటు లేకుండా తొందరగా మేల్కొని ఐక్యమత్యంతో ముందుకు కదిలి ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును రద్దు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చందుపట్ల జనార్దన్, వేముల యాదగిరి, విడపు రాజు, చిలుకమారి శ్రీనివాస్, సబ్బని రాజేందర్, మంచికట్ల మురళి, ఎం. రమేష్, ఈ. చంద్రశేఖర్, ఎస్. సత్యనారాయణ, ఎం. బిక్షపతి, ఈ. సాగర్, ఎం. వెంకట్రాజం, ఈ. వెంకటేశ్వర్లు, టి. దేవేందర్, ఎం. విజయ్, ఎం. రమేష్, టి. సంపత్ కుమార్, ఎం. వెంకటేశ్వర్లు, కే. ప్రభాకర్, కే. రామచంద్రం, అఖిలపక్ష నాయకులు గుడిపాటి జయపాల్ రెడ్డి, వేల్పుల రత్నం, సందేల వెంకన్న, మర్త రవీందర్, వెంకట్రావు, టి. హనుమంతరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సిర్సపల్లి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ తరలింపు పై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో ఏర్పాటు చేయాలనుకుంటున్న వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్ కేంద్రం) ప్లాంట్‌ను అక్కడి నుండి తరలించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, జేఏసీ నాయకులు శనివారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిశారు. సచివాలయంలో ప్రత్యేక సమావేశం వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు, హుజురాబాద్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ప్లాంట్ వల్ల స్థానికంగా తలెత్తే ఇబ్బందులను, ప్రజల ఆందోళనలను మంత్రికి వివరించారు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి, ప్లాంట్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు.

-- మంత్రి సానుకూల స్పందన...

సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ నాయకులు వివరించిన సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి, ప్లాంట్ తరలింపునకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, హుజురాబాద్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా



సహకరిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె సుహాసిని, హుజురాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పత్తి అనిత కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు సొల్లు సునీత, సందమల్ల పుణ్య, ఖాళిక్ హుస్సేన్, పలకల ఈశ్వర్ రెడ్డి, ఆవునూరి సమ్మన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి స్వామి రెడ్డి, సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామారావు, కొలిపాక సమ్మయ్య, మేకల తిరుపతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొరు సుగుణాకర్ రెడ్డి, తుమ్మనపల్లి సర్పంచ్ అన్నాడి మాధవి-రవిందర్ రెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, మాజీ ఎంపిటిసి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల వెంకట్, మార్కెట్ డైరెక్టర్ తునికి రవి, బండారి సదానందం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రైతు మృతి

**పొలం పనుల్లో ఉన్న గోపయ్యపై పిడుగు పడి విషాదం**

**కన్నీరుమున్నీరైన కుటుంబం**

**బూర్గంపహాడ్: పొలం పనికి వెళ్లినవాడు..**

**తిరిగి ఇంటికొస్తాడని ఎదురుచూసిన కుటుంబానికి మిగిలింది విషాదమే.."**

*బూర్గంపహాడ్ ,ప్రభాత వార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామానికి చెందిన రైతు సోడె గోపయ్య (55) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం కురిసిన వర్షంలో గోపయ్య తన పొలంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ ఘటనలో గోపయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతడితో ఉన్నవారు ఏమి జరిగిందో అర్థం చేసుకునేలోపే ప్రాణాలు విడిచినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక్క క్షణంలో మారిపోయిన కుటుంబ జీవితంగోపయ్య మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఇంటి పెద్దగా ఉన్న అతని ఆకస్మిక మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి తీరని లోటుమృతుడు గోపయ్యకు భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఇంటికి ఆధారం అయిన వ్యక్తిని ఒక్క క్షణంలో కోల్పోయాం.." అంటూ కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. రైతుల భద్రతపై ప్రశ్నలువర్షాకాలంలో పొలం పనులు చేస్తున్న రైతులకు పిడుగుపాటు ప్రమాదం ఎప్పటికప్పుడు ముప్పుగా మారుతోంది. సరైన జాగ్రత్తలు, అవగాహన లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పొలం కోసం ప్రాణం పెట్టిన రైతు.. అదే పొలంలో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం.

## మండుటెండలో రైతన్నల ఆందోళన తహశీల్దార్ హామీతో దీక్ష విరమణ

*తల్లాడ, మే 02, ప్రభాతవార్త*

ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం మండుటెండను సైతం లెక్కజేయకుండా తహశీల్దార్ కార్యాలయం ముందు రైతులు ఆందోళన చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరచి మూడు వారాలైన ధాన్యం కొనుగోలు చేసే నాధుడే లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఇప్పటికే రైతులు





80 శాతం పండిన పంటను దళారులకు విక్రయించారని మిగిలిన 20 శాతం ధాన్యాన్ని కూడా కొనే పరిస్థితి లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు ఆందోళన చెందే పరిస్థితి నెలకొందని, ఇటీవల రైతులు రోడ్డెక్కినా పట్టించుకునే పరిస్థితి లేదని రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఖాళీ సంచులు కూడా ఇచ్చే పరిస్థితి లేదంటే రైతు ఏ స్థితిలో ఉన్నాడో అర్థమవుతోందని విమర్శించారు. ఆందోళన చేస్తుండటంతో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి శిబిరం వద్దకు వెళ్ళి మీ న్యాయమైన సమస్యను పరిష్కరించడం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆందోళన విరమింపజేయాలని కోరడంతో తహశీల్దార్ హామీపై ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గిర్దావర్ కిరణ్, తల్లాడ గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, నాయకులు నల్లమోతు మోహన్‌రావు, ఐనాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్ పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ బదిలీ బాధాకరం

*తల్లాడ, మే 02, ప్రభాతవార్త*

తల్లాడ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ రెహమాన్ బదిలీ కావడంతో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం సాయంత్రం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ టి. కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఉద్యోగమంటే కత్తి మీద సాములాంటిదని, డిప్యూటీ తహశీల్దార్‌గా రెండు నెలల వ్యవధిలోనే అటు ప్రజలు, ఇటు ఉద్యోగులగా మన్ననలు పొందడంతో రెహమాన్ చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు. సన్మాన గ్రహీత రెహమాన్ మాట్లాడుతూ రెండు నెలల వ్యవధిలోనే తాను డిటిగా పనిచేశానని తనకు తహశీల్దార్‌తో పాటు సిబ్బంది తమపై చూపిన అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, జిపిఓలు వెంకట్, హనుమంతరావు, గురవయ్య, వెంకట కృష్ణ, విజయ్, రామాంజనేయులు, బి. రమేష్, నూర్జహాన్, ప్రమీల, మమత, స్వప్న, నల్లగొండ శ్రీను, జాని, చిట్టెమ్మ, ధరణి ఆపరేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వ జాప్యం

## ఇల్లంద మార్కెట్ ముందు బీఆర్ఎస్ ధర్నా

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు , రైతులు ఆందోళన, ధర్నా నిర్వహించారు.

**రైతుల అరిగోస అరూరి రమేష్ ఆగ్రహం**

ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న అరూరి రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్నా, ఇప్పటి వరకు 5 శాతం కూడా కొనుగోళ్లు జరగడం లేదని మార్కెట్లలో గన్నీ బస్తాలు అందుబాటులో లేకపోవడం, కాంటాలు సకాలంలో జరగకపోవడంతో రైతులు నెలల తరబడి కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నా పట్టింపు లేకపోవడం , సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ జాప్యం జరుగుతోందని, ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని



విమర్శించారు. గతంలో కేసీఆర్ రైతు పక్షపాతిగా ఉండి రైతులను అక్కున చేర్చుకున్నారు. కానీ నేడు రాహుల్ గాంధీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరిట రైతులను నమ్మించి మోసం చేసి ఓట్లు దండుకున్నారని అరూరి రమేష్ అన్నారు. అనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రాంతంలో గతంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు రాజకీయంగా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు రెండు వార్డులల్లో అధికార పార్టీకి సపోర్ట్ చెయ్యకుండా ఇతర పార్టీలకు సపోర్ట్ చేశారనే నెపంతో ఆర్డర్ ఇచ్చి మళ్ళీ సొసైటీ కి కేటాయించడం ఎంతవరకు సమంజసమొ మిరే ఆలోచించుకోవాలి ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చెయ్యాలి తప్ప ఇలా రైతులను ఇబ్బందులకు గురిచెయ్యడం మంచి పరిణామం కాదని రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

**మే 6న సమరశంఖం**

రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నెల మే 6న వరంగల్‌లో నిర్వహించబోయే బీఆర్ఎస్ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సమరశంఖం పూరిస్తామని హెచ్చరించారు. తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,కౌన్సలర్స్ గుజ్జ వీరన్న,కుమారస్వామి, సురేష్,రమా రాజశేఖర్, మండలపార్టీ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్,మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీ మార్కెట్ చైర్మన్ సంపత్ రెడ్డి,కుమ్మరిగూడెం ఉపసర్పంచ్ తిరుపతి,బాలాజీ,మురళీ, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి ఎల్లస్వామి,వార్డు మెంబర్ కుమారస్వామి, అనిమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్,సిలివేరు శ్రీధర్,బొడ్డుపెల్లి శ్రీకాంత్,శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి డివిజన్ కేంద్రాలలో ప్రజా వాణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖిప్రజావాణిఖి కార్యక్రమం ఇకపై ప్రజలకు మరింత చేరువ కానుంది.జగిత్యాల జిల్లాలోని ప్రజలు తమ సమస్యల విన్నపాలను సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా,నేరుగా డివిజన్ స్థాయిలోనే ఫిర్యాదు చేసేలా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్లలో సంబంధిత ఆర్డీవో ల ఆధ్వర్యంలో 2026 మే 4 నుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు.వీరు ఫిర్యాదుల స్వీకరణ నుండి పరిష్కారం వరకు అన్ని దశలను పర్యవేక్షి స్తారు. ప్రతి సోమవారం జరిగే ఈ సమావేశానికి డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి.ప్రజలు సమర్పించే వినతులను ఆయా శాఖల అధికారులు అక్కడికక్కడే పరిశీలించి,వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను చూపుతారు.డివిజన్ స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఫిర్యాదుదారులు తమ వినతిపత్రాలతో పాటు సమస్యకు సంబంధించిన మద్దతు పత్రాలను జత చేయాలని సూచించారు.కాగా,జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని,ప్రజలు తమ సౌకర్యాన్ని బట్టి డివిజన్ లేదా జిల్లా స్థాయిలో వినతులు అందజేయవచ్చని యంత్రాంగం స్పష్టం చేసింది. దీనివల్ల సమస్యల పరిష్కార ప్రక్రియలో వేగం పెరగడంతో పాటు,ప్రజలకు ప్రయాణ భారం కూడా తగ్గుతుందని ఆశిస్తున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

రాజకీయాలకు కతీతంగా పని చేయాలి

అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణ 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన 48 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ,మున్సిపల్ ఛైర్మెన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ .అనంతరం రోటరీ పార్క్ వద్ద చలి వేంద్రాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 900 మీటర్ల లో యావర్ రోడ్డు విస్తరణ చేయటం జరిగింది.డబల్ బెడ్ రూం ఇండ్ల లో,పట్టణం లోతాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,అమృత్ స్కీమ్ లో నిధులు ఉన్నాయి అని అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.రోటరీ పార్కు అభివృద్ధి కోసం గతంలో నిధులు కేటాయించడం జరిగింది అని గుర్తు చేశారు.కొందరు కావాలని జగిత్యాల అభివృద్ధి కి అడ్డం పడాలని చూసిన అభివృద్ధి నీ ఎవరు ఆపలేరు అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు...రాజకీయాలకు అతీతంగా అందరూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి సహకారం అందించాలని అన్నారు.జగిత్యాల పట్టణం లో రోడ్లు,డ్రైనేజీ సమస్యలు లేకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు.ప్రభుత్వంలో కలిసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డా.నరహరి, డి ఇ లు వరుణ్,ఆనంద్,వార్డు నాయకులు నకుమల్ల రాజు ,దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్,లవంగ రాజేందర్,వెన్నెల నరేందర్ ,లక్ష్మీ నారాయణ భరత్ ,కావేటి నవీన్ కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్ 2027 విజయవంతానికి సమన్వయంతో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సెన్సస్ 2027 విజయవంతానికి సమన్వయంతో ముందుకు సాగాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ, డీసీపీ రామ్ రెడ్డితో కలిసి సెన్సస్ 2027 పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1881 నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనగణన జరుగుతోందని, కోవిడ్ వల్ల ఆలస్యమైన 16వ జనగణన ఇప్పుడు చేపడుతున్నామని చెప్పారు. ఇది చట్టబద్ధ ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ వివరాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ నిర్వహించి 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని, రెండో దశ 2027 ఫిబ్రవరి మార్చిలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1548 బ్లాకులు గుర్తించామని పేర్కొన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం ఉందని, వెబ్‌సైట్ ద్వారా వివరాలు నమోదు చేసి 11 అంకెల నంబర్ పొందాలని సూచించారు. 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నా కేవలం 1500 నమోదులే జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే 4 రోజుల్లో 50 వేల నమోదులే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఎన్టీపీసీ, కేశోరం, ఆరఎఫ్‌సీఎల్, సింగరేణి సంస్థలు 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం మరియు వార్డులో కనీసం 100 కుటుంబాలు స్వీయ గణన చేసేలా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓలు సురేష్, బి గంగయ్య పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ప్రముఖుల విరాళాలు

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ లోని రాంపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, ప్రతిష్టాపన కార్యక్రమం కోసం గ్రామ ప్రముఖులు, దాతలు విరాళాలు అందజేశారు...ఈ సందర్భంగా ముందుగా రాంపూర్ సర్పంచ్ ఖిరడం భరత్ కుమార్ఖి రూ.1,00,116/ విరాళాన్ని అందజేశారు. గుడి చైర్మన్ తాబేటి వెంకటేశ్వర్లు రూ. 50,116/ విరాళాన్ని సమర్పించారు. తాబేటి వీరస్వామి రూ. 50,116/ విరాళం అందజేశారు...అలాగే గీసుగొండ మాజీ శ్రీగిది పోలీసు ధర్మారావు రూ. 51,116/ లు కీ.శే. జన్నపురెడ్డి నారాయణరెడ్డి విజయలక్ష్మి కుటుంబం రూ. 25,000/ గజ్జి రవి రూ. 25,000/ విరాళాలను సమర్పించారు..

# మచ్చాపూర్‌లో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

## పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయం పొందండి

## వ్యవసాయ శాస్త్రవేత్త డా: వి. వెంకన్న

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వివిధ పంటలు, సస్యరక్షణ, పంట మార్పిడి, ఎరువుల వాడకం గురించి రైతుల ముంగిట్లకు వెళ్లి సలహాలు అందజేయడం జరిగింది. తదనంతరం గ్రామ సర్పంచ్ " బోడకుంట్ల మానస ప్రకాష్" అధ్యక్షతన శనివారం గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు(ఆర్.ఎం.ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. వి. వెంకన్న మాట్లాడుతూ యూరియా మోతాదుకు మించి వేస్తే పంటలు చీడపీడల బారినపడి సాగుఖర్చు పెరుగుతుంది కాబట్టి రైతులు సుస్థిర దీర్ఘకాలిక వ్యవసాయం చేయటానికి సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడి,సాగుఖర్చు తగ్గించుకొని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఒకేపంటను సంవత్సరాలతరబడి ఒకే ప్రాంతంలో సాగుచేస్తే తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరుగుతుంది. భూభౌతికస్థితి బాగుపరచడానికి రైతులు పంటమార్పిడి తప్పనిసరిగా చేసి నాణ్యమైన అధిక దిగుబడులు,ఆదాయం పొందవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ళితిళిళీ శాస్త్రవేత్త డ్డా జె. భార్గవి మాట్లాడుతూ రైతులు మంచి ధర ఉన్న వంగడాలు వేసుకోని లాభసాటి వ్యవసాయం చెయ్యాలని, అవసరానికి తగ్గట్టుగా పంటకు నీరు పెట్టి భావితరాలకోసం జలవనరులను కాపాడాలని, సేంద్రియ పద్ధతులు పాటిస్తూ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం సాధించాలన్నారు.అధిక యూరియా, రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచక్షణారహితంగా వాడటం వల్ల హానికారక మూలకాలు ఆహారచక్రం లోకి ప్రవేశించి క్యాన్సర్ వ్యాధికి కారణమోతున్నాయని వినీళీలీ కన్సల్టెంట్ శ్రీ. సారంగం తెలిపారు. వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టనిచ్చే జీలుగ, పెసర వంటి పంటలను వానాకాలం పంటలసాగుకు ముందు పొలాల్లో విరివిగా చల్లుకొని భూమిలో కలియదున్ని భూసారం పెంచుకోవాలన్నారు. నిషేధిత హెచ్. టి. బి. టి. పత్తివిత్తనాలు అమ్మినా, కొన్నా, కలిగివున్నా, సాగుచేసినా క్రిమినల్ కేసులు నమోదు ఔతాయన్నారు. పారాక్వాట్ కలుపు మందు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినందున ఎవ్వరూ వాడొద్దన్నారు.సర్పంచ్ శ్రీమతి బోడకుంట్ల మానస మాట్లాడుతూ ఇలాంటి రైతు అవగాహన కార్యక్రమాల వల్ల రైతులకు కొత్తవిషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని, సాధ్యమైనన్ని ఎక్కువ సమావేశాలు గ్రామాల్లో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తినివీ స్మిత,వార్డు సభ్యులు,ఇన్పుట్ డీలర్స్, అభ్యుదయ రైతులు, రైతులు, వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు బి. శ్రీకాంత్, జి.ప్రవీణ పాల్గొన్నారు.